

# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

బుధవారం 11, సెప్టెంబర్ 2024 | 16 పేజీలు


## ధీర వనిత ఐలమ్మ స్ఫూర్తిదాయకం



16లో.. జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

గోదావరి ఉప్పొంగడంతో ఛత్తీస్‌ఘడ్ నుండి రాకపోకలకు ఆటంకం..

అందకారంలో ఏజెన్సీ ప్రాంతాలు..

జలదిగ్బంధంలో వెంకటాపురం - భద్రాచలం ప్రధాని రహదారి.

చేపల వేటకు ఎవరు వెళ్లవద్దని అధికారులు హెచ్చరికలు జారీ..



# జలదిగ్భంధంలో ఏజెన్సీ..

ములుగు జిల్లా, ప్రభాతవార్త :

గత నెల రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ములుగు జిల్లా తడిసి ముద్దవుతుంది. వాగులు ఉప్పొంగి లోతట్టు ప్రాంతాల్లో వరి, పత్తి వంటి పంటలు నీట మునిగి, ఇసుక మేటలతో రైతులకు కన్నీళ్లే మిగిల్చాయి మళ్లీ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో ములుగు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నాయి. జిల్లాలో కురుస్తున్న వర్షాలకు తోడు ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరదలతో గోదావరి నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం, ఏటూరునాగారం, మంగపేట మండలంలోని గోదావరి పరివాహక ప్రాంతాల్లో పలుచోట్ల గోదావరి వరద పోటెత్తుతోంది.



2లో..

## పీవీ విజ్ఞాన కేంద్రాన్ని పూర్తి చేయాలి



హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య

16లో..

భీమదేవరపల్లి, ప్రభాతవార్త : పీవీ విజ్ఞాన కేంద్రంని త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. మంగళవారం రోజున మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించి గత ప్రభుత్వం చేపట్టిన పనులైన పివి విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియం, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడాస్థలం తదితర పనులను ప్రజా ప్రతినిధులను, అధికారులను నాణ్యత పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత ఆసుపత్రి సందర్శించి పరిశీలించి ఎక్సరే యంత్రం పనిచేయకపోవడంతో దాని మరమ్మత్తు ప్రతిపాదనలను పంపించాలని మండలంలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు.

## వైద్యా కళాశాలలో తరగతుల ప్రారంభానికి సిద్దం

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా



16లో..

నర్సంపేట, ప్రభాతవార్త: నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతులు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన కళాశాల నిర్వహణ,ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన..

ఆర్టీసీ డ్రైవర్లకు ఉరితాడుగా మారిన

## బ్రీత్ ఎనలైజర్స్

భయం గుప్పిట్లో వరంగల్ టూ డిపో డ్రైవర్లు

బ్రీత్ ఎనలైజర్లు తప్పుడు రిపోర్టు ఇస్తున్నాయంటూ ఆర్టీసీ డ్రైవర్ల నిరసన



16లో..

# జలదిగ్భంధంలో ఏజెన్సీ..

మొదటి పేజీ తరువాయి

ములుగు జిల్లా, వాజేడు మండలం, టేకులగూడెం వద్ద గోదావరి వరద నీరు వంతెనను ముంచి వేసింది. దీంతో తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ అంతర్రాష్ట్ర రవాణా సోమవారం రాత్రి నుండి నిలిచిపోయింది. జాతీయ రహదారి 163పై సుమారు 6 అడుగులకు పైగా వరదనీరు చేరటంతో సోమవారం రాత్రి నుండి ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. వెంకటాపురం మండలంలో కొండాపురం దగ్గర బల్లకట్టు వాగు, కుక్కతోగు వాగు ఉప్పొంగుతుండడంతో భద్రాచలం నుండి వెంకటాపురంకి రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. జిన్నెల వాగు ఉప్పొంగి లోపలి గ్రామాలైనా కలిపాక, గిప్పపురం, పెంకవాగు, సీతారాంపురం గ్రామాలు అంధకారంలో మునిగాయి. గోదావరి నీటిమట్టం వేగంగా పెరుగుతూ ఉండడంతో గోదావరి తీర ప్రాంతం పరివాహక ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, భారీ వర్షాలు కారణంగా వాగులు దాటవద్దని, చేపల వేటకు వెళ్లరాదని రెవెన్యూ పోలీస్ అధికారులు ఇప్పటికే ప్రజలను అప్రమత్తం చేసే పనిలో నిమగ్నమయ్యారు.

**ప్రజలను అప్రమత్తం చేస్తున్న అధికారులు..**

కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కలెక్టర్ స్వయంగా ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అధికారులకు పలు ఆదేశాలు ఇస్తున్నారు. ఇళ్లలో ఉండొద్దు అని, వరద పెరిగే ప్రమాదాలు లేకపోలేదని అధికారులకు సహకరించాలని సూచించారు. ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు ఒక పక్క వివిధ ప్రాజెక్ట్స్ గేట్స్ ఎత్తివేయడం మరో పక్క గోదావరికి వరద వేగంగా పెరుగుతుండడంతో పునరావాస కేంద్రాలకు వెళ్లాలని సూచించారు. రెవెన్యూ, పోలీస్, ఎలక్ట్రిసిటీ, పంచాయితీ రాజ్, ఇరిగేషన్, ఆర్ అండ్ బీ, హెల్త్ పలు ప్రభుత్వ శాఖల అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. అకారణంగా ప్రజలను ఎవరినీ బయటకు రాకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను, ఇరిగేషన్ అధికారులందరు ముంపు ప్రాంతాల్లోనే ఉండి పరిస్థితులు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు.

**చేపల వేటకు ఎవరు వెళ్లొద్దు.. లక్ష్మీ రాజయ్య, తహసీల్దార్ వెంకటాపురం**




లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ అన్ని శాఖల అధికారులతో సమన్వయంగా పని చేస్తున్నాము. విద్యుత్ స్తంభాలు, వరద ఉధృతి వేగంగా ఉన్న వాగులు, ప్రమాదకరంగా ఉన్న చెరువు మత్తడుల వద్దకి ప్రజలు ఎవరు వెళ్లవద్దని అప్రమత్తం చేస్తున్నాం. గోదావరివరద ప్రమాదకరంగా ప్రవహిస్తున్నందున చేపల వేటకు ఎవరు వెళ్లవద్దని హెచ్చరికలు చేశాం. సహాయ కార్యక్రమాలు చేపట్టడానికి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉన్నారు.

**లోతట్టు ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేస్తున్నాము.. కొప్పుల తిరుపతి, ఎస్సై వెంకటాపురం**

ఎగువ నుంచి వస్తున్న గోదావరి వరద ఉధృతి వలన యస్‌హెచ్ - 12 వెంకటాపురం - భద్రాచలం ప్రధాన రహదారి పై కొండాపురం, వీరభద్రవరం, గ్రామాల సమీపంలో గల జిన్నెలవాగు, కుక్కతొర్రి వాగుల వద్ద వరద నీరు చేరింది. ఇందువలన లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. కావున తాత్కాలికంగా రాకపోకలు నిలిపి వేయడం జరిగింది. భద్రాచలం - వెంకటాపురం వెళ్ళే ప్రయాణికులు ఏటూరు నాగారం, మణుగూరు మీదుగా తమ ప్రయాణం సాగించాలి.



# తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించిన తనయ

కొడుకుతో సమానమైన కుతురులు

శోకసంద్రమైన చింతలపల్లి గ్రామస్తులు

హాజరైన రాజకీయ నాయకులు, జర్నలిస్టులు



ప్రభాతవార్త, ఎల్కతుర్తి:

మండలంలోని చింతలపల్లి గ్రామంకు చెందిన హింగే అశోక్ గుండె జబ్బుతో ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న ప్రజాప్రతినిధులు జిల్లా జర్నలిస్టులు మండల జర్నలిస్టులు డివిజన్ రిజర్వేషన్లు హాజరై మృతి చెందిన విషయంపై ఆరాధిసి నివాళులర్పించారు. ఇద్దరు కూతుర్లు కొడుకులు లేని లోటును తీర్చినట్లు గ్రామస్తులు చెప్పుకొచ్చారు. తమ అంతిమయాత్రలో కొడుకు తలకొరివి పెట్టినట్లుగా కూతుర్లు పెట్టడం చూసిన గ్రామస్థులు శోకసంద్రంలో మునగిగారు. హింగె అశోక్, పద్మ భార్యభర్తలు, వీరికి హారిక, అక్షయ అనే ఇద్దరు కూతుర్లు ఉన్నారు. హారికకు వివాహం జరుగగా, అక్షయ తల్లిదండ్రులతో ఉంటూ అగ్రికల్చర్ బీఎస్సీ చదువుతోంది. పది రోజుల క్రితం అశోక్‌కు గుండెపోటు రావడంతో హైదరాబాద్ కిమ్స్ ఆసుపత్రిలో జాయిన్ చేశారు. పరిస్థితి విషమించడంతో సోమవారం ఉదయం తుదిశ్వాస విడిచారు. అశోక్ అంతిమ సంస్కారాలు చింతలపల్లిలో మంగళవారం జరిగాయి. అశోక్‌కు మారులు లేకపోవడంతో పెద్ద కూతురు హారిక కుండపట్టి, తండ్రి అంతిమ సంస్కారాలు నిర్వహించి. అందరితో కలివిడిగా ఉండే వ్యక్తి గుండెపోటుతో మృతి చెందడం ఆ గ్రామస్తులను కలిచివేసింది. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో స్నేహితులు, తోటి జర్నలిస్టులు, బంధుమిత్రులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని కడసారి వీడ్కోలు పలికారు.

# అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు

**- గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలి**

**- ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షణ**

**- మున్నేరు కాల్వలో ప్రతిమల నిమజ్జనం**

**- అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు**



క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

నగరంలోని త్రీ టౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గణేష్ మండపాల నిర్వాహకులతో నిర్వహించిన అవగాహనా సమావేశంలో అపశృతులు దొర్లకుండా గణేష్ నిమజ్జన ఏర్పాట్లు చేసుకోవాలని అడిషనల్ డీసీపీ ప్రసాద్‌రావు సూచించారు. మంగళవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాల్వొడ్డు, ప్రకాశ్‌నగర్ సమీపంలోని వినాయక నిమజ్జన ప్రాంతంలో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని అన్నారు. ట్రాఫిక్ ఇబ్బందులు కలుగకుండా పర్యవేక్షించాలని మున్నేరు కాల్వలో ప్రతిమల నిమజ్జనంకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని వివరించారు. నిమజ్జన ప్రాంతాల్లో వృద్దులు , పిల్లలు లేకుండా చూసుకోవాలని విద్యుత్ సరఫరాలో నిమజ్జన ప్రక్రియకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భారీకేడ్లు ఏర్పాటు చేయడంతోపాటు విద్యుత్ దీపాలు అమర్చుకోవాలన్నారు. ఈ మార్గంగుండా వెళ్లే వాహనాలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎసిపి రమణమూర్తి, ఎఆర్ ఎసిపి సుశీల్‌కుమార్, త్రీ టౌన్ సిఐ దోమల రమేష్ పాల్గొన్నారు.

# ఐఐటీ మద్రాసులో పత్ర సమర్పణ చేసిన కేయూ అధ్యాపకులు సవితజ్యోత్స్న




ఎడ్యుకేషన్ కేయూ, ప్రభాతవార్త :

చెన్నైలోని ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో ఈనెల 2నుంచి 7వ తేదీ మధ్య నిర్వహించిన ప్రతిష్టాత్మక 18వ ఇంటర్నేషనల్ కాంగ్రెస్ థర్మల్ ఎనాలసిస్ అండ్ కాలోరిమేట్రీ-2024 లో కేయూ రసాయన శాస్త్ర విభాగ ఆచార్యులు ఆచార్య టి.సవితాజ్యోత్స్న పత్ర సమర్పణతోపాటు టెక్నికల్ సెషన్‌కు చైర్ చేసినట్లు వెల్లడించారు. అంతర్జాతీయ జాతీయ స్థాయి సైంటిస్టులు పాల్గొనే ఈ సమావేశంలో అవకాశం దొరకడం చాలా అరుదు అని వెల్లడించారు. ఈసందర్భంగా పలువురు బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు ఆచార్య టి.సవితాజ్యోత్స్న ను అభినందించారు.

# మున్నేరు వంతెనలపై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు

క్రైమ్ ఖమ్మం సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

నగరంలో కొన్నిరోజులుగా కురుస్తున్న వర్షాలు, వరద ప్రభావిత ప్రాంతాలను దృష్టిలో పెట్టుకొని మున్నేరు వంతెనలపై ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు తీసుకున్నామని అడిషనల్ డిసిపి ప్రసాద్‌రావు పేర్కొన్నారు. మంగళవారం ప్రకాశ్‌నగర్ మున్నేరు వంతెన స్పాన్ బేరింగ్ పక్కకు జరగడంతో వంతెన మరమత్తులు జరుగుతున్నందు వల్ల రాకపోకలు నిలిపివేసి మళ్లించిన ప్రాంతాలను పర్యవేక్షించారు. ఈ నేపథ్యంలో మిగిలిన రెండు వంతెనలపై పెరిగిన ప్రయాణికుల రద్దీ దృష్ట్యా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా నియంత్రిచాలన్న ఉద్దేశ్యంతో కాల్వొడ్డు మున్నేరు వంతెన, కరుణగిరి వంతెనపై ట్రాఫిక్ విధులకోసం 26మంది అదనపు పోలీస్ సిబ్బందిని కేటాయించినట్లు వివరించారు. పోలీస్ కమీషనర్ ఆదేశాల మేరకు మున్నేరు, కరుణగిరి వంతెనలపై ప్రమాదాలు ట్రాఫిక్ జామ్ కాకుండా షిఫ్ట్ డ్యూటీలతో వాహనాల రాకపోకలు క్రమబద్ధీకరిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు మోహన్‌బాబు, సాంబశివరావు, యస్ఐలు ప్రభాకర్, వెంకన్న, సాగర్ పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై పటిష్ట చర్యలు

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఖమ్మం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రజారోగ్యం విషయమై ప్రభుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు. జిల్లాలో ఎన్ని కేసుల నమోదులు వందశాతం చేపడుతూ వారిని వైద్యఆరోగ్య శాఖచే నిరంతరం పర్యవేక్షణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో డెలివరీ అంచనా తేది ఉన్న గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. వైద్యాదికారులు, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది గర్భిణులతో ప్రతిరోజు టచ్‌లో ఉండి, వారి ఆరోగ్య విషయమై సలహాలు సూచనలు చేస్తూ, సాధారణ ప్రసవానికి చేపట్టాల్సిన చర్యలపై వారికి అవగాహన కల్పించి చైతన్యంతెచ్చుట జరుగుచున్నట్లు ఆయన అన్నారు. జిల్లాలో వచ్చే 15 రోజుల్లో 444 మంది గర్భిణుల డెలవరీ అంచనాలున్నట్లు గుర్తించి వారిపట్ల ప్రత్యేక దృషఌ్ట సారించామన్నారు. ప్రస్తుత వరదల సందర్భంలో ఈ గర్భిణీల్లో 7 మంది డెలవరీలు జరిగాయన్నారు. ఇట్టి వారిని వైద్య ఆరోగ్య సిబ్బంది 108, 104 వాహనాల్లో ప్రభుత్వ ఆసుపత్రులకు తరలించి ప్రసవాలు చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. అంచనా డెలివరీ తేది ఉన్న గర్భిణీలు సమయానుసారంగా వైద్యాదికారులు, వైద్య ఆరోగ్య సిబ్బంది సలహాలు, సూచనలు పాటించాలని ఆయన అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు 896 వైద్య బృందాలతో 296642 కుటుంబాలను సందర్శించి 1045774 మంది ఆరోగ్య సర్వే చేశామన్నారు. ఇందులో 9299 మందికి జ్వరం, 379 మందికి డయేరియా ఉన్నవారికి చికిత్స అందించామన్నారు. 65832 మందికి మందులు అందించినట్లు 510 మందికి మెరుగైన చికిత్స నిమిత్తం జిల్లా ఆసుపత్రికి రెఫర్ చేసినట్లు ఆయన తెలిపారు. భారీ వర్షాలు, వరదల దృష్ట్యా ప్రత్యేక వైద్య శిబిరాలు ప్రభావిత ప్రాంతాల్లో వైద్య సేవలు అందిస్తూ నిరంతరం అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్న వైద్యాదికారులు, వైద్య ఆరోగ్య సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

## ప్రజాస్వామిక పోరాటాలకు స్ఫూర్తిదాయకం

*గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త:*




భూమికోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం చేసిన పోరాటాలే కాక తెలంగాణ సాయుధ పోరాటాల్లో చాకలి ఐలమ్మ చేసిన ప్రజాస్వామిక పోరాటాలు అందరికి స్ఫూర్తిదాయకమని సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ వీరవనిత, సాయుధపోరాటయోదురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని నాయకులతో కలిసి ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి, మహిళా చైతన్యానికి ఐలమ్మ ప్రతీకగా నిలిచారన్నారు. ఆనాడు నిరంకుశ నిజాం రజాకార్లను, దేముఖులకు వ్యతిరేకంగా పోరాడిన వీరవనిత, యోదురాలని ఆమే ధైర్యసహసాలను గుర్తుచేశారు. ఆయోదురాలి ధైర్య సహసాలు, పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శనీయమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పోతుల నర్సింహారావు, అన్నం శ్రీనివాసరావు, దూపాటి జనార్ధన్, సింగు రమేష్, కట్టెబోయిన పిచ్చయ్య, జనిగే పద్మ, నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

## వరద బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

*కురవి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:*



ఇటీవల కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ప్రభుత్వం ఆదుకోని నష్టపోయిన వారికి ఇంటికి రూ.50వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం ఏర్పాటు చేసిన గ్రామసభలో సిపిఐఎం నాయకులు నాగయ్య, శ్రీనివాస్, కృష్ణయ్యలు మాట్లాడుతూ గత పది రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు ప్రజలు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలన్నారు. వర్షానికి దెబ్బతిన్న కురవి పెద్దచెరువు కట్టను మరామత్తు చేయాలన్నారు. వర్షాలకు పంటనష్టపోయిన రైతులను ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలన్నారు. లేనియెడల బాధితులతో కలిసి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కిషన్‌నాయక్, జ్యోతిబసు, మురళి, వీరేందర్, పద్మ, రాజన్న, సమ్మయ్య, గంగవ్వ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## తమ్ముడిని కత్తితో పొడిచిన అన్న

*నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

క్షణికావేశంలో తమ్ముడిని అన్న కత్తితో పొడిచిన ఘటన పట్టణంలో మంగళవారం చోటు చేసుకుంది. వివరాలు ఈ విధంగా ఉన్నాయి. పట్టణంలోని రాంనగర్ కాలనికి చెందిన దొడ్డ దేవేందర్, దొడ్డ అమరేందర్ అనే ఇద్దరు అన్నాదమ్ములు ఉన్నారు. వీరికి తల్లిదండ్రులు అనారోగ్యంతో మృతిచెందడంతో చిన్ని చిన్న పనులు చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నారు. వీరిద్దరు కలిసి ఒకే చోట జీవనం కొనసాగిస్తున్నారు. తన తమ్ముడు అమర్ తన మాట వినడం లేదనే ఉద్దేశంతో అన్న దేవేందర్ కత్తితో దాడి చేయగా కత్తి పొట్టలో దిగి తీవ్ర గాయమైంది. వెంటనే స్థానిక ఆసుపత్రి తరలించగా ప్రథమ చికిత్స చేసిన వైద్యులు పరిస్థితి విషమించడంతో వరంగల్ ఎంజిఎంకు తరలించారు.



## సీజనల్ వ్యాధులను అరికట్టడంలో నిర్లక్ష్యం చేయొద్దు

### -జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్

*నెక్కొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



సీజనల్ వ్యాధులు విజృభిస్తున్న నేపథ్యంలో వాటిని అరికట్టడంలో సిబ్బంది ఏ మాత్రం నిర్లక్ష్యం చేయకూడదని జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ అన్నారు. మండలంలోని అలంకానిపేట అప్పలరావుపేట బంజరుపల్లి తదితర గ్రామాలల డెంగ్యూ కేసులు నమోదయ్యాయి జిల్లా వైద్యాధికారి ఆదేశాల మేరకు ఆయా గ్రామాలలో వైద్య సిబ్బంది మంగళవారం దోమల మందు పిచికారి చేపట్టారు.కాగా జిల్లా ప్రోగ్రాం అధికారి మోహన్ సింగ్‌తో పాటు నర్సంపేట వర్ధన్నపేట డిప్యూటీ డిఎంఅండ్ హెచ్‌వోలు డాక్టర్ ప్రకాష్ డాక్టర్ గోపాల్ రావులు అప్పల్‌రావుపేట గ్రామాన్ని సందర్శించారు.డెంగ్యూ వ్యాధిగ్రస్తులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.అలాగే గ్రామంలో పారిశుద్ధ్య నివారణ చర్యలు ఎలా చేపట్టారు ఆరా తీశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యాధులను అరికట్టడం ప్రజలను అప్రమత్తం చేయడం ఇది నిరంతర ప్రక్రియ అన్నారు.రోజువారి వైద్య ఆరోగ్య కార్యక్రమాలతోపాటు సిబ్బంది గ్రామాల్లో అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు.వ్యాధులు తగ్గుముఖం పట్టేంతవరకు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ అర్చన, డాక్టర్ సుమన్, నర్సంపేట సబ్ యూనిట్ మలేరియా అధికారి నంద, హెల్త్ అసిస్టెంట్లు రవిచంద్ర రెడ్డి, సంజీవ్ కుమార్, సిబ్బంది సుజాత, సరోజ, పంచాయతీ కార్యదర్శులు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తల్లిబిడ్డల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ

*నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



ప్రతి తల్లిబిడ్డల ఆరోగ్యంపై అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఐసిడిఎస్ సిడిపివో మాధురి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో పోషణ మాసం సందర్భంగా అంగన్వాడీ టీచర్లతో ప్రత్యేక సమావేశంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీవో మాట్లాడుతూ తల్లి బిడ్డ ఆరోగ్యంపైన ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడంతో పాటు పిల్లల్లో వయసుకు తగిన బరువు, ఎత్తుకు తగ్గ పౌష్టికాహారం అందేలా అంగన్వాడీ టీచర్లు చూడాలని ఆమె ఆదేశించారు. ఎప్పటికప్పుడు పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని ఆమె పేర్కొన్నారు. అనారోగ్యంగా ఉన్న పిల్లల పేర్లను అంగన్వాడీ టీచర్ల ద్వారా ఎన్ఎంఎం వైద్యుల ద్వారా పిల్లలకు ఆకలి పరీక్షలు నిర్వహించాలన్నారు. అవసరమైతే ఎన్ఆర్‌సికి పంపాలని ఆమె పేర్కొన్నారు. అనంతరం సిడిపివోలు శ్రీదేవి, హేమలతలు మాట్లాడుతూ ప్రతి బిడ్డ తల్లిపై అంగన్వాడీ టీచర్లు ప్రత్యేక శ్రద్ధ చూపించడం బాధ్యతగా ఉండాలని వారు తెలిపారు. ఈ నేపథ్యంలో కస్తూర్బా గాంధీ గురుకుల విద్యాలయంలో రక్తహీనత శిబిరాన్ని నిర్వహించి తగు మందులను విద్యార్థులకు అందజేయాలన్నారు. స్థానిక వైద్యాధికారి రవీంద్రనాయక్ మాట్లాడుతూ బాలబాలికలు బాల్యంలోనే ఆరోగ్య సమస్యలు ఎదురైన వెంటనే ప్రభుత్వ వైద్య శాఖలు తీసుకొచ్చి తగు వైద్యం చేయడంతో పాటు పోషకాహారాలు అందించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌జీవో ప్రశాంతి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా ప్రజలకు అవగాహన కల్పించి ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి తెలియజేయాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమం అనంతరం అంగన్వాడీ టీచర్లతో పలు అంశాలపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది అంగన్వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను బలోపేతం చేయాలి

*దుగ్గొండి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

గ్రామాలలో మహిళా సంఘాలను బలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలని ఎంపీడీవో డాక్టర్ అరుంధతి అన్నారు.మండల ప్రశాంతి మహిళా సమైఖ్య భవనంలో మంగళవారం వీవోఏలకు శిక్షణ శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కిషోర బాలికలతో ప్రత్యేక సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు.15 సంవత్సరాల నుండి 18 సంవత్సరాల లోపు బాలికలతో సంఘాలను ఏర్పాటు చేయాలన్నారు.బాలికల సంఘాలతో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించాలన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ ఈవో ద్వారా పద్మజ, ఏటీఎం గుజ్జుల రాజ్‌కుమార్, సమాఖ్య అధ్యక్షురాలు లలితా, కోశాధికారి సావిత్రి, జయరాణి, కవిత, సరోజ తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## అక్రమ బెల్లం రవాణాదారుల అరెస్ట్

### -ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

### -ఎక్సైజ్ సిఐ చిరంజీవి

*మహబూబాబాద్,సెప్టెంబర్10,ప్రభాతవార్త*



ఆంధ్ర రాష్ట్రంలోని నెల్లూరు నుండి మహబూబాబాద్ అక్రమంగా బెల్లం రవాణా చేస్తున్న నలుగురు వ్యక్తులను మంగళవారం అరెస్ట్ చేసినట్లు ఎక్సైజ్ సిఐ చిరంజీవి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, జిల్లా టాస్క్‌ఫోర్స్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన దాడుల్లో నెల్లూరు నుండి మహబూబాబాద్‌కు ట్రైన్‌లో అక్రమంగా బెల్లం, పటికను తీసుకొచ్చి జిల్లాలోని చిన్నగూడూరు మండలం మంగోలిగూడెం తండాకు, కేసముద్రం మండలం బడితండాకు సరఫరా చేస్తున్న నలుగురు మంగోలిగూడెంకు చెందిన లూనావత్ మహేందర్, మచ్చ వీరన్న, బడితండాకు చెందిన మోహన్, బోడమంచతండాకు చెందిన భూక్య చంటిలను అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న నాలుగు ద్విచక్ర వాహనాలు, 500కేజీల బెల్లం, 20కేజీల పటిక, 20లీటర్ల సారాయిని సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ నిషేధిత నల్లబెల్లం, సారాయిని తయారుచేసినా, విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో డిటిఎఫ్ ఎక్సైజ్ సిఐ నీరజ, డిటిఎఫ్ ఎక్సైజ్ ఎస్సై ఆర్.కిరీటి, సిబ్బంది వెంకన్న, శేఖర్, నర్సింహారావు, హచ్య, రాజు, ఇబ్రహీం తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతి

*జనగామ టౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :*



జనగామ జిల్లా ఆస్పత్రిలో ఒక గుర్తు తెలియని వ్యక్తి చికిత్స పొందుతూ మృతిచెందినట్లు జనగామ పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... ఈనెల 3వ తేదీన ఒక గుర్తుతెలియని వ్యక్తి జనగామ పట్టణంలోని నాగులకుంట ప్రాంతంలో పడిపోయి ఉండగా ప్రశాంత్ అనే వ్యక్తి అదేరోజు ఉదయం జనగామ జిల్లా ఆస్పత్రిలో అడ్మిట్ చేశారని, సదరు వ్యక్తి చికిత్స పొందుతూ ఈనెల 8వ తేదీ (ఆదివారం) సాయంత్రం మరణించినట్లు తెలిపారు. అతని గురించి ఎవరూ రాలేదని, వ్యక్తి మృతదేహాన్ని మార్చురీలో భద్రపర్చడం జరిగిందని తెలిపారు. అతడి వివరాలు తెలుసుకోగా వ్యక్తి పేరు భాస్కర్(60) s/o చంద్రమౌళి, శివాజీనగర్, వరంగల్‌కు చెందిన వ్యక్తిగా తెలిసిందని, ఆయనకు తెలిసిన వారుజనగామ పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించగలరని తెలియచేశారు.

## వరద బాధిత జర్నలిస్టు కుటుంబాలకు ఆర్థికసాయం

*మరిపెడ,సెప్టెంబర్10,ప్రభాతవార్త*

ఇటీవల కురిసిన వర్షాలు అన్నివర్గాలను అతలాకుతలం చేశాయి. మంగళవారం ఉల్లెపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్టు వి.తిరుమలరావు, ఉల్లెపల్లి తండాకు చెందిన తిరుపతిలు ఇటీవల కురిసిన వర్షానికి కట్టుబట్టలతో మిగిలారు. అన్ని రకాలుగా తీవ్రంగా నష్టపోవడంతో మంగళవారం టియుడబ్ల్యుజె ఐజెయు జిల్లా అధ్యక్షుడు సి.హెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ బృందం వారి గ్రామాలకు వెళ్లి పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి వారిరువురికి చెరో 5వేల చొప్పున సాయం అందజేశారు. ఈ సందర్భంగా బాధిత జర్నలిస్టులు వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, గంధసిరి రవి, జిన్న లచ్చయ్య, మచ్చరాజేష్, గుంటి సురేష్, వేణుగోపాల్, గోవర్ధన్, శ్రీనివాస్, ప్రవీణ్‌నాయక్, శ్రీకుమార్, శ్రీశైలం, దీపక్ తదితరులు ఉన్నారు.



# సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్‌ను కలిసిన నాయకులు

**-ప్రధాన సమస్యలపై**

**చొరవ చూపాలని వినతి**

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన మయాంక్ సింగ్‌ను నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. పూలబోకేను అందజేసి కాటారం మండలంలో గల ప్రధాన సమస్యలపై చొరవ చూపాలని విన్నవించారు. కాటారం మండలంలో 501, 418 సుందరాజ్‌పేట శివారు 94సర్వే నెంబర్‌లతో పాటు వివిధ గ్రామ పంచాయతీలో పెండింగ్‌లో ఉన్న అసైన్డ్ భూములకు ఆన్‌లైన్ పట్టాల పంపిణీకి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. గ్రామీణ ఎస్సీ, ఎస్టీ రైతులకు పట్టా పాసుబుక్‌లు అందిస్తే రైతుబంధు, రైతుబీమాతో పాటు బ్యాంకు రుణాలు పొందే అవకాశం ఉంటుందని, గత ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో నిరుపేద రైతులంతా ప్రభుత్వ సంక్షేమ పథకాలు పొందలేకపోయారని తెలిపారు. 5మండలాల పరిధిలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చిన్న కాళేశ్వరం ప్రాజెక్టు పనులు పూర్తయ్యేలా చూడాలని, ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన రైతులకు పరిహారం అందేలా చూడాలని కోరారు. కార్యక్రమంలో కాటారం మాజీ ఎంపిపి పంతకాని సమ్మయ్య, కాటారం మాజీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుంభం రమేష్ రెడ్డి, భూపెల్లి రాజు, చీమల రాజు, గద్దం కొమురయ్య, ఆత్మకూరి కుమార్, కొట్టె ప్రభాకర్, అలీమ్, సమ్మిరెడ్డి, రామనారాయణ తదితర రైతులు ఉన్నారు.

## ఘనంగా గణనాధుని పూజలు

*మహాముత్తారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



మహాముత్తారం మండలంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గణనాధునికి ఘనంగా పూజలు నిర్వహించారు. నవరాత్రుల 4వ రోజులో భాగంగా భక్తులు భక్తిశ్రద్ధలతో తమ మొక్కులను సమర్పించుకున్నారు. ఊరూరున, వాడవాడలా గణనాథుల వద్ద భక్తులు ప్రత్యేక పూజలను నిర్వహిస్తూ తమ భక్తిని చాటుకుంటున్నారు. ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు పండి అంతా శుభాలు కలుగాలని మొక్కుకున్నట్లు తెలిపారు. ఆయా గణనాథుల వద్ద అన్నదాన కార్యక్రమాలు నిర్వహించగా గణపతి మండపాల వద్ద శోభాయమానంగా పండుగ వాతావరణం నెలకొంది.

## ప్రశాంతంగా నేషనల్ అచీవ్మెంట్ సర్వే

*మొగుళ్లపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



మండలంలోని అన్ని పాఠశాలల్లో 3, 6, 9వ తరగతులు చదువుతున్న విద్యార్థులకు మంగళవారం నిర్వహించిన నేషనల్ అచీవ్మెంట్ సర్వే 2024మొదటి ప్రాక్టీస్ టెస్టు ప్రశాంతంగా జరిగిందని నోడల్ ఆఫీసర్ లింగాల కుమారస్వామి తెలిపారు. ఈసందర్భంగా పిడిసిల్ల, మొట్లపల్లి, ముల్కలపల్లి పాఠశాలల్లో పరీక్షలను పరిశీలించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## నాయి బ్రాహ్మణ టౌన్ కమిటీ ఎన్నిక

*చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



నాయి బ్రాహ్మణ చిట్యాల టౌన్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడు మేడిపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం ఎన్నిక జరిగింది. అధ్యక్షుడిగా తూముల సంజీవ్, ప్రధాన కార్యదర్శిగా మాదాసు దేవేందర్, ఉపాధ్యక్షులుగా తూముల కుమారస్వామి, సూత్రపు వీరస్వామి, కోశాధికారిగా సూత్రపు శివాజీ, ప్రచార కార్యదర్శిగా తూముల జగదీష్, కార్యవర్గ సభ్యులుగా తూముల రాములు, శైలేందర్, భూపతిలను ఎన్నుకున్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలు

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి కూడలిలో చాకలి ఐలమ్మ 39 వర్ధంతి సందర్భంగా చాకలి ఐలమ్మ విగ్రహానికి బహుజన సమాజ్ పార్టీ కాటారం మండల అధ్యక్షులు బొడ్డు రాజబాబు, యువైఎఫ్‌ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి కూడలిలో గల చాకలి ఐలమ్మ విగ్రహానికి రజక సంఘం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పున్నం శంకర్, సతీష్, సుమన్, అశోక్, రజనీకాంత్, కల్లగుంట సురేష్, పైడాకుల సురేష్, మహేందర్, పవన్, హరీష్, శ్రీనివాస్, దేవయ్య, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## కారోబర్ల సంఘం జిల్లా ఇంచార్జ్‌గా మెండ మల్లేష్

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కారోబర్ల సంఘం ఇంచార్జ్‌గా మెండ మల్లేష్‌ను కారోబర్ల సంఘం అధ్యక్షులు సాదుల శ్రీకాంత్ హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జిల్లాల ఇంచార్జ్ నియామకాలలో భాగంగా మెండ మల్లేష్‌ను నియమించినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ..గత ప్రభుత్వం మల్టీ పర్పస్ విధానాన్ని తీసుకువచ్చి కారోబర్లను ఇబ్బందులకు గురిచేసిందని ఆరోపించారు. కనీసం సుప్రీంకోర్టును ఇచ్చిన తీర్పును గౌరవించకుండా సమానపనికి సమాన వేతనం ఇవ్వాల్సి ఉండగా కేటగిరీలను విభజించి 51వ జీఓను రద్దుచేసి 60జీఓను అమలు చేయాలని ధర్నాలు రాస్తారోకోలు చేసిన మళ్ళి గత ప్రభుత్వం పట్టించుకోక పోయిందని, పంచాయతీ కారోబర్ల ఉసురు తగిలిపోయిందని మండిపడ్డారు. ప్రజాప్రభుత్వ పాలనలో కారోబర్లను అసిస్టెంట్ పంచాయతీ కార్యదర్శులుగా నియమించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని, పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్కను, ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబులు పూర్తి హామీలు నెరవేరుస్తారని నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన జిల్లా నూతన ఇంచార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.




**కాటారం,కాళేశ్వరం, మల్హర్‌రావు, మహాముత్తారం**

## సబ్ కలెక్టర్‌ని కలిసిన బిఎస్పీ మండల అధ్యక్షుడు రాజబాబు

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం సబ్ కలెక్టర్‌ను తన కార్యాలయంలో నూతనంగా విధుల్లో చేరిన మయాంక్ సింగ్‌ని బిఎస్పీ కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు రాజబాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈసందర్భంగా ఆయనకు సబ్ డివిజన్‌లో ప్రజలకు ఎదురవుతున్న సమస్యల గూర్చి క్లుప్తంగా వివరించారు. ఈవిషయమై సబ్ కలెక్టర్ సానుకూలంగా స్పందించినట్లు బొడ్డు రాజబాబు ప్రకటనలో పేర్కొన్నారు.

## ఘనంగా గణపతి నిమజ్జనోత్సవ వేడుకలు

*కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



గణపతి నవరాత్రుల ఉత్సవాల సందర్భంగా మూడు రోజులు ముగించుకొని నాలుగో రోజు నిమజ్జనానికి వినాయకుడు సిద్ధమైంది. శనివారం నుండి కొలుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి తమ మొక్కులను సమర్పించుకున్నారు. కాటారం మండలకేంద్రంలోని గారెపల్లి గ్రామంలోని హమాలివాడకు చెందిన మంతెన సురేష్-సుష్మితలు, మండల్ రాజమణి, కడారి గౌరమ్మ, వెంకటమ్మ, మెరుగు సునీత, వేమునూరి సౌజ, రామిళ్ల తిరుపక్క, కోరెళ్ల సమ్మక్క, నల్లబుగ్గ సమ్మక్క, ఆత్మూరి సువర్ణ, కోడిపల మనెక్క, పొట్ల తిరుమల, వేమునూరు నగేష్, మండల రాజు, చేకూర్తి వెంకటేష్, కడారి ధనుష్, కిరణ్, సుదర్శన్, పురోహితులు అర్చకులు మాడుగుల నాగరాజు శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ స్ఫూర్తిని చాటాలి

**-రజక సంఘం అధ్యక్షుడు కుమార్**

*చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*



వీర వనిత చాకలి ఐలమ్మ స్ఫూర్తినీ చాటాలని రజక సంక్షేమ సంఘం చిట్యాల మండల అధ్యక్షుడు ముసాపూరి కుమార్ అన్నారు. మండలకేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా మంగళవారం నిర్వహించారు. చాకలి ఐలమ్మ భూమికోసం, భుక్తికోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంతరం ఉద్యమించిన వీర వనిత అని కొనియాడారు. ఆమె ఆశయసాధనకు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి ఉప్పుల కిరణ్, ఉపాధ్యక్షుడు ముసాపురి రవిందర్, నాయకులు పాండ్రాల వీరస్వామి, ముసాపురి కిషన్, గంగాధరి శ్రీనివాస్, మల్లేష్, సతీష్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## రేపాకలో పోషణ మాసోత్సవం

*రేగొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

పిల్లలు పౌష్టికాహారం తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్ సుమలత, రమాదేవి అన్నారు. మంగళవారం పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా పిల్లలకు అందించాల్సిన ఆహార పదార్థాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

# పీవీ విజ్ఞాన కేంద్రంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**-హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**



*హన్మకొండ జిల్లా బ్యూరో -ప్రభాతవార్త*

నూతనంగా నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో ఆడిటోరియం,యాంపి థియేటర్, సైన్స్ మ్యూజియం,గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్,క్రీడా స్థలం,విగ్రహాలు తదితర పనులను సంబంధించిన అన్ని ఏర్పాట్లను నాణ్యతగా పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రవీణ్య అన్నారు.మంగళవారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం వంగరలోని మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్మారకార్థం నిర్మిస్తున్న పీవీ విజ్ఞాన కేంద్రంలో జరుగుతున్న వివిధ నిర్మాన పనులను కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా విజ్ఞాన కేంద్రంలో నిర్మాణ పనులకు సంబంధించిన వివరాలను అధికారులను సంబంధిత నిర్మాణ సంస్థ ప్రతినిధులను వివరాలు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.పనులకు సంబంధించి కలెక్టర్ పలు సూచనలు సలహాలు చేశారు.అనంతరం వంగరలోని ఉన్నత ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు.ఆరోగ్య కేంద్రానికి సంబంధించిన అన్ని విభాగాలను సందర్శించి వాటికి సంబంధించిన సమాచారాన్ని సంబంధిత వైద్య ఆరోగ్య సిబ్బందని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా భీమదేవరపల్లిలోని కస్తూర్బా బాలికల పాఠశా,కళాశాలను కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వెంట డీఈవో వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలితా దేవి, ఆర్డీవో వెంకటేష్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.




## మీడియా పాయింట్ అధ్యక్షుడిని సన్మానించిన స్నేహితులు



*హసన్ పర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:*

ఇటీవల హసన్ పర్తి మండల మీడియా పాయింట్ అధ్యక్షుడిగా ఎన్నికైన ఎలుకరాజు సదానందం (వార్త)ను మంగళవారం తన చిన్ననాటి స్నేహితులైన వినాయక పరపతి సంఘం సభ్యులు ఘనంగా సన్మానించుకున్నారు. ఈ సందర్భంగా పరపతి సంఘం అధ్యక్షుడు గుడికందుల సురేష్ మాట్లాడుతూ.. తమ మిత్రుడైన సదానందం మీడియా పాయింట్ అధ్యక్షుడిగా ఎన్నికైనందుకు మాకు గర్వంగా ఉందని తెలిపారు. మండలంలోని సమస్యలను వెలికి తీసి సామాన్య ప్రజలకు న్యాయం జరగడంలో ముందు వరుసలో ఉండాలని మేము ఆశిస్తున్నట్లు సురేష్ తెలిపారు. రెండు సంవత్సరాల పాటు అధ్యక్షుడు స్తానంలో ఉండే అనేక సమస్యలకు పరిష్కారం చూపుతాడని ఆశాభావాన్ని స్నేహితులు వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సదానందం మాట్లాడుతూ.. తన ఉన్నతిని ఆకాంక్షిస్తూ స్నేహితులు సత్కరించడం గర్వంగా ఉందని, ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. సన్మానించిన వారిలో ప్రధాన కార్యదర్శి కాలే యాదగిరి, కోశాధికారి నాగేందర్, గౌరవ సభ్యులు వెంకట స్వామి, మీసరికొండ సాంబయ్య, సభ్యులు బరుపటి సంపత్, దీకొండ బిక్షపతి, ఉప్పుల రవీందర్, గంట రమేష్, సంద్రు నటరాజ్, రాజేంద్రప్రసాద్, ఎలకరాజ్ కుమారస్వామి, ముస్తాక్ పాల్గొన్నారు.

## వీర వనిత చాకలి ఐలమ్మ

**-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు**

*శాయంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరాటం చేసిన గొప్ప వీర వనిత చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.చాకలి ఐలమ్మ 39వ వర్థంతి సందర్భంగా మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్థంతి వేడుకల్లో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ భూమికొరకు భుక్తి కొరకు వెట్టిచాకిరి విముక్తి కొరకు జరిగిన సాయుధ పోరాటంలో దొరలు,రజాకార్ల దురాగతాలను ఎదిరించిన గొప్ప వీరవనిత ఐలమ్మఅని,కొంగు నడుముకు చుట్టి,కొడవలొ చేతపట్టి నైజాం సర్కార్‌తో పాటు విస్నూర్ దొరల ఆగడాలను ఎదిరించిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు.రాష్ట్ర ప్రభుత్వం చాకలి ఐలమ్మ వర్థంతి,జయంతి వేడుకలను కూడా అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు.



## ఘనంగా ఐలమ్మ వర్ధంతి

*భీమదేవరపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం రోజున మండల రజక సంఘం అధ్యక్షులు చేర్యాల తిరుపతి ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు హాజరై చిత్రపటం పూలమాలవేసి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాధనకోసం సాయుధ పోరాటంలో ఎగిసిన పోరాట పటిమ కలిగిన ఉద్యమ నాయకురాలు అన్యాయాన్ని వీర వనిత చాకలి ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల రజక సంఘం గౌరవ అధ్యక్షులు గుడికి శంకరయ్య, మాజీ ఎంపిటీసీ బొల్లం రమేష్, జేఏసి నాయకులు డాక్టర్ ఎదులాపురం తిరుపతి, కాంగ్రెస్ నాయకులు చిదుర శివకుమార్, డబ్బా శంకర్, టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు శనిగరం సదానందం, కొదురుపాక సాధన్, రచ్చ సంపత్, గుడి కందుల శ్రీనివాస్ తదితర నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు స్టీల్స్ ప్లేట్ల పంపిణీ

*ప్రభాతవార్త, ఎల్కతుర్తి:*

మండలంలోని దామెర గ్రామములో మంగళవారం ఎస్సీ కాలనీ ప్రైమరీ పాఠశాలలో హుజరాబాద్‌కు చెందిన గంగిశెట్టి మధురమ్మ మెమోరియాల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ సభ్యులు గంగిశెట్టి దయాకర్ జ్ఞాపకార్థము హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దామెర ఎస్సీ కాలనీలో చదువుతున్న 45 మంది విద్యార్థులకు మధ్యాహ్న భోజనం చేయుటకు స్టీల్ ప్లేట్లను ట్రస్టు నిర్వాహకులు గంగిశెట్టి జగదీశ్వర్(రిటైర్డ్ టీచర్) పంపిణీ చేశారు. ముఖ్యఅతిధులు మండల నోడల్ ఆఫీసర్ రమణారెడ్డి, బీసీ కాలనీ ప్రైమరీ స్కూల్ హెడ్ మాస్టర్ సాల్మన్, రిటైర్డ్ పీజీ హెచ్ఎం సమ్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సంఘాలు పారిశ్రామిక సంఘాలుగా ఎదగాలి

**-ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**

*సంగెం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త*

గ్రామీణ మహిళ సంఘాలు పారిశ్రామిక సంఘాలుగా ఎదగాలని పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం రోజున సంగెం మండల కేంద్రంలోని ఇందిర మహిళ శక్తి శాంతి సమైక్య మహిళ సంఘం మండల సమావేశం నిర్వహించిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి వివిధ వ్యాపారాలు చేసుకోవడానికి లబ్ధిపొందిన మహిళ సమైక్య లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు.లోహిత గ్రామానికి చెందిన త్రివేణి స్వయం సహకార సంఘమునకు శ్రీరామ ఎంటర్‌ప్రైజేస్ మద్దర్ యూనిట్ ద్వారా అందించిన ఎలక్ట్రికల్ ఆటోను ఎమ్మెల్యే ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా మహిళ సంఘాలను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలను వ్యాపార పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇందిరా మహిళ శక్తి పథకానికి రూపకల్పన చేసిందన్నారు.మహిళ సంఘాలకు వ్యాపార రంగంలో పెట్టుబడి పెట్టడడం కోసం సంఘ సభ్యురాళ్లకు ఏఏ వ్యాపారం చేయాదలుచుకున్నారో అట్టి వ్యాపారాలకు సరిపడి బ్యాంక్ రుణాలు అందివ్వడం జరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిర మహిళ శక్తి సంఘాలను బలోపేతం చేసి వారిని కోటీశ్వర్లను చేయాలని దృఢసంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఆయన అన్నారు.ఇందులో భాగంగానే సంగెం మండలానికి గెదేల పెంపకం కోసం 108 యూనిట్లను వివిధ జీవనోపాధులకోసం 593 యూనిట్లకు టార్గెట్‌గా నిర్ధారించామని అన్నారు.అదేవిధిగా బ్యాక్ యార్డ్ ఫౌల్ట్రీలో 60 యూనిట్లను మరియు పిఎంఎఫ్‌లో 22 యూనిట్లు టార్గెట్ నిర్థారించామని అదేవిధంగా ఒక పూర్తి స్థాయి మదర్ యూనిట్ కింద రెండువేల కోడిపిల్లలను ఆరు వారల పాటు పెంచి మండల పరిధిలోని లబ్దిదారులకు చిన్నచిన్న యూనిట్లుగా బ్యాక్ యార్డ్ ఫౌల్ట్రి రూపంలో అందిస్తామని ఆయన తెలిపారు. మహిళా సంఘ సభ్యులకు రెండు లక్షల రుణం పొందిన సభ్యులకు ఎలాంటి ప్రీమియం లేకుండా ఇన్సూరెన్స్ కవరేజి కల్పించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రమాద బీమా కింద పది లక్షల రూపాయల వరకు బీమా ఏర్పాటు చేయడం జరిగింది. దీనికి ఎలాంటి ప్రీమియం చెల్లించాల్సిన అవసరం లేదని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆర్థికపరమైన, సాంకేతికపరమైన శిక్షణలు ఇచ్చి వారి యొక్క నైపుణ్యతను మెరుగు పరిచి వ్యాపార రంగంలో



రాణించేలా కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిషలు కృషి చేస్తుందని అన్నారు. అనంతరం మండల పరిషత్‌లో అధికారులతో అభివృద్ధి ప్రగతిపై ఎమ్మెల్యే సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపిడివోతో పాటు పంచాయతీ కార్యదర్శులు,స్పెషల్ ఆఫీసర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. ఇందులో గ్రామాల వారిగా జరిగిన, జరగాల్సిన అభివృద్ధి పనులపై ఆయా శాఖల వారిగా వివిధ అంశాలపై క్షుణ్ణంగా ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ మండల సమగ్ర అభివృద్ధికి అన్ని శాఖల అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను క్షేత్ర స్థాయిలో సక్రమంగా అమలు చేయాలని రాజకీయాలకు అతీతంగా అర్హులైన లబ్ధిదారులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందరికి వర్తింప చేయాలని బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. రైతులు అప్పులతో బాదపడకుండా అర్హులైన ప్రతి రైతుకు రెండు లక్షల రుణమాఫీ చేసిందని వివిధ రుణమాఫీ రాని రైతుల సమస్యలను పరిష్కరించి రుణమాఫీ వర్తించేలా సంబంధిత అధికారులు సహకరించాలని కోరారు. గ్రామ పంచాయతీ పనుల్లోని వైకుంఠ దామాల ఆవరణంలో పిచ్చిమొక్కలను తొలగించి కంపౌండ్ వాల్ నిర్మాణం చేపట్టాలన్నారు. గ్రామంలో నిర్వహిస్తున్న రేషన్ షాపులను ఉదయం 7గంటలకు తెరుచుకునేలా చర్యలు చేపట్టాలని ప్రతి ఒక్క రేషన్ కార్డు దారులకు రేషన్ బియ్యం అందుతున్నాయా లేదా అని తెలుసుకోవాలని రేషన్ డీలర్ల షాపులపై నిఘా పెంచాలని స్టాక్ ఎప్పటికిప్పుడు చెక్ చేసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఉన్న షాపులకు ట్రేడ్ లైసెన్స్ అందజేయాలని అన్నారు. గ్రామ కార్యదర్శులు, స్పెషల్ ఆఫీసర్లు సమయపాలన పాటించాలని గ్రామాల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా సత్వర చర్యలు చేపట్టాలని అంగన్వాడీ కేంద్రాలకు వచ్చే బాలింతలు భోజనం చేస్తున్నారా లేదా సక్రమంగా ఇస్తున్నారా లేదా అని పరిశీలించాలని సూచించారు. శానిటేషన్, సాగునీరు, స్ట్రీట్‌లైట్లు పర్యవేక్షించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ మేనేజర్ అనిల్‌కుమార్, ఎంపిడివో రాజేశ్వర్‌రావు అధికారులు, మండల కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ ప్రైవేటు ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

**ఎన్‌హెచ్ఆర్‌సీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా హాజరైన ఎన్‌హెచ్ఆర్‌సీ రాష్ట్ర అధ్యక్షులు**

**డాక్టర్ మొగుళ్ళ భద్రయ్య, స్థానిక ఎంఈఓ సామల శ్రీనివాస్**




**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ఎన్‌హెచ్ఆర్‌సీ ములుగు జిల్లా అధ్యక్షులు పెట్టెం రాజు ఆధ్వర్యంలో మంగళవారం ప్రైవేటు పాఠశాలల్లో ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని నిస్వార్ధంగా విద్యార్థుల భవిష్యత్తుకు బోధన చేస్తూ వారి ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేస్తున్న ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయులకు జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల గౌరవ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిలుగా రాష్ట్ర అధ్యక్షులు డా. మొగుళ్ల భద్రయ్య, ఎంఈఓ సామల శ్రీనివాస్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంఈఓ సామల శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల ప్రయోజ నాలే ముఖ్యంగా భావించి చాలీచాలని జీతాలతో ప్రైవేటు ఉపాధ్యాయ వృత్తిని నమ్ముకొని విద్యారంగంలో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న ప్రైవేటు ఉపాధ్యాయులు అభినందనీయులని అన్నారు. ఎన్‌హెచ్ఆర్‌సి ఆధ్వర్యంలో ప్రైవేటు ఉపాధ్యాయులను సన్మానించుకోవడం గొప్ప విషయమని అన్నారు. డా. మొగుళ్ల భద్రయ్య మాట్లాడుతూ దీర్ఘ కాలం ప్రైవేటు పాఠశాలల్లో పనిచేసే ఉపాధ్యాయులను సన్మానించే కార్యక్రమం 33 జిల్లాల్లో నిర్ణయించా మని ఈ కార్యక్రమాన్ని ములుగు జిల్లా నుండి శ్రీకారం చట్టామని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులతో పోటీగా ప్రైవేటు ఉపాధ్యాయులు కూడా తీవ్రంగా విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని అన్నారు. ప్రైవేటు పాఠశాలల ఉపాధ్యాయుల సంక్షేమం కోసం ప్రత్యేక బోర్డు ప్రభుత్వం ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్య క్రమంలో సముద్రాల మధుసూదనాచారి, భూక్య సమ్మయ్య, లావు డియా రాజు, గొట్టె రమేష్, ముప్పు పూర్ణేందర్, గడ్డం సారంగపాణి, మాదారి శ్రీనివాస్, దొంతిరెడ్డి నిరంజన్ రెడ్డి, ఇమ్రాన్ ఖాద్రి, బల్భూరి జనార్ధన్ తదితరులను ప్రశంసాపత్రం, జ్ఞాపిక, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఈసీ సభ్యులు, జి. సంజీవ, ములుగు పట్టణ అధ్యక్షులు కోడిపాక రవి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## జిల్లా ప్రజలకు సులభతరమైన సేవలు అందించాలి

**ములుగు సబ్ రిజిస్ట్రార్‌ను కలిసిన రవిగౌడ్**



**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ప్రజలకు సులభతరమైన సేవలు అందించాలని కల్లు గీత కార్మిక సంఘం జిల్లా నాయ కులు గుండెబోయిన రవి గౌడ్ అన్నారు. ఇటీవల నూతనంగా ములుగు సబ్ రిజిస్ట్రార్‌గా విధుల్లో చేరిన దిలీప్ చంద్ర గోపాల్‌ను మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి ఆత్మీయ సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవి గౌడ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ప్రజలందరికి సులభతరమైన రిజిస్ట్రేషన్ సేవలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు టౌన్ ఇంచార్జ్ పైడిమళ్ల రంజిత్ కుమార్ గౌడ్, జిల్లా కమిటీ సభ్యులు మోడెం రమేష్ గౌడ్, గాజర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, గట్టు ప్రశాంత్ గౌడ్, గడ్డం వినయ్ గౌడ్, మోడెం చంద్ గౌడ్‌లు పాల్గొన్నారు.

# మీటర్ నుండి కరెంట్ వాడటం సామాజిక బాధ్యత

**లక్ష్మీదేవిపేట లైన్ ఇన్స్‌పెక్టర్ సమ్మిరెడ్డి**

**వెంకటాపూర్ సబ్ ఇంజనీర్ రాజు**



**ములుగు, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** నిబంధనల ప్రకారం గృహ అవసరాలకు విద్యుత్ వినియోగించుకునేందుకు మీటర్లు ఏర్పాటు చేసుకొని విద్యుత్ వాడటం సామాజిక బాధ్యత అని లక్ష్మీదేవిపేట ఏఈ సురేష్, సబ్ ఇంజనీర్ రాజులు అన్నారు. లైన్ ఇన్స్‌పెక్టర్ సమ్మిరెడ్డి, అసిస్టెంట్ లైన్ మెన్ కృష్ణాకర్‌ల ఆధ్వర్యంలో మంగళవారం లక్ష్మీదేవిపేట, పట్వారిపల్లె గ్రామాలలో గృహజ్యోతి పథకంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏఈ సురేష్, సబ్ ఇంజనీర్ రాజు లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు విని యోగించు కోవాలని అన్నారు. గృహజ్యోతి పథకంలో భాగంగా తక్కువ విద్యుత్ 500 వాట్ల వరకు వినియోగించే వినియోగదారులకు రూ. 825 లతో పాటు 18 శాతం జీఎస్టీ చెల్లించాలని అన్నారు. ప్రతి ఒక్కరు మీటర్లు ఏర్పాటు చేసుకోవాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో అన్‌మ్యాన్ క్యాండి డెట్ గొదిరె సూరి, విద్యుత్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు. కాగా ఈ రెండు గ్రామాలలో కలిపి సుమారు 25 మంది మీటర్లకు డబ్బులు కట్టారు.

## బాధిత కుటుంబానికి అండగా కాంగ్రెస్ పార్టీ

*గోవిందరావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :*



బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుదని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ అన్నారు. మండలంలోని పసర నాగారం గ్రామంలో చిన్న వయసులోనే ఆకస్మిక గుండెపోటుతో మరణించిన కదారి వెంకటేశ్వర్లు కుటుంబాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బద్దం లింగారెడ్డి, ఆధ్వర్యంలో పాలడుగు వెంకటకృష్ణ మండల నాయకులతో కలిసి పరామర్శించి, మృతుడి కుటుంబానికి 25 కేజీల బియ్యాన్ని,పదకొండు వేల రూపాయలను ఆర్థిక సహాయాన్ని అంద జేశారు. ఈ సందర్భంగా వెంకటకృష్ణ మాట్లాడుతూ, కదార్ల వెంకటేశ్వర్లు మరణం కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని, వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసవుత్ సీతారాంనాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, లక్నవరం మత్స్య శాఖ అధ్యక్షుడు పులుగుజ్జు వెంకన్న, చింత క్రాంతి, దేపాక కృష్ణ, పంగ శ్రీను, యనమద్దిని శ్రీనివాస్, కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, పోరిక శాంత తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*ఏటూర్‌నాగారం,సెప్టెంబర్ 10, ప్రభాతవార:*



మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక సంఘం నాయకులు ఐలమ్మ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటి చెప్పిన ధీర వనిత చాకలి ఐలమ్మ అని భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం ఎదురొడ్డి పోరాడి మహిళా లోకానికి స్ఫూర్తినిచ్చిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు ముక్కెర లాలయ్య , పర్వతాల లాలయ్య, ముక్కెర లాలయ్య (లడ్డు), చింతలపల్లి సుమాన్, పర్వతాల యల్లయ్య, పర్వతాల ప్రసాద్, రఘుపతి, గిరిబాబు, వెంకటేశ్వర్లు, రవి,సుశాంత్, విష్ణు, సరిత, వాణి తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ జర్నలిస్టు మృతి బాధాకరం



**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండల రిపోర్టర్, హింగే అశోక్ గుండెజబ్బుతో ఇటీవల మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర రైతు రుణ విమోచన కమిషన్ మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అశోక్ మృతి బాధాకరమని, దేవుడు ఎల్లవేళలా కుటుంబ సభ్యులను భగవంతుడు చల్లంగా చూస్తాడని ఈ సందర్భంగా వారు అన్నారు. ఈ కార్యక్రమంలో రాఊష నాయకులు జెండా రాజేష్, మోర్తాల చందర్ రావు, సంపత్ రావు, రైతు రక్షణ సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వరికెల కిషన్ రావు, హనుమకొండ జిల్లా రతు రక్షణ సమితి అధ్యక్షులు ఇంగే భాస్కర్, జిల్లా నాయకులు హింగే శివాజీ, సుధాకర్, సంతాజీ, బాపు రావు, నాయకులు సాంబాజీ రావు, రాజేశ్వర్ రావు, చిరంజీవి, కుడితాడి రాజు, బూర్గుల రామారావు, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయితీకి శవపేటిక బహూకరణ

**ఐనవోలు,ప్రభాతవార్త** మండలంలోని ఒంటిమామిడిపల్లి గ్రామ పంచాయితీకి మాజీ సర్పంచ్ ఆడెపు దయాకర్ తన తండ్రి సుధాకర్ జ్ఞాపకార్ధంగా రూ.80వేల విలువ గల శవపేటికను మంగళవారం బహూకరించారు.కార్యక్రమంలో గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్,ఎంపీవో రఘుపతిరెడ్డి,కార్యదర్శి బుర్ర వేణు ఉన్నారు.



# సీనియర్ రిపోర్టర్ హింగే అశోక్ మృతి బాధాకరం

**-సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి,**

**మండల కార్యదర్శి ఊట్కూరి రాములు**

**ప్రభాతవార్త, ఎల్కతుర్తి:** మండలంలోని చింతలపల్లి గ్రామానికి చెందిన హింగే అశోక్ ఇటీవల గుండె జబ్బుతో మృతి చెందగా సీపీఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి, మండల కార్యదర్శి ఊట్కూరి రాములు పుష్పగుచ్చం ఇచ్చి, తమ వ్యక్తిగత ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సీనియర్ రిపోర్టర్ మృతి చెందడం బాధకరమని ప్రభుత్వం జర్నలిస్టులు సంక్షేమ నిధుల నుండి ఆదుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు లక్ష్మణ్, నిమ్మల మనోహర్, మద్రి విజయ్, సీపీఐ నాయకులు, కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేసినట్లు వారు తెలిపారు.



## ఎయిడ్స్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

నెక్కొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు ఎయిడ్స్ పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ మండలి సహకారంతోవరంగల్‌జిల్లా దిశ ఆదేశాల మేరకు నెక్కొండ మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ హాస్పిటల్‌లో ఆశ డే సందర్భంగా సంస్థ అవుట్ రిచ్ వర్కర్ రేణుక అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక డాక్టర్ రాహెల, డా.మౌనిక, హెల్త్ సూపర్‌వైజర్, ఏఎన్ఎంలు, సంస్థ సిబ్బంది లక్ష్మి, విజయ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి

ఇనుగుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండల కేంద్రంలో చిట్యాల చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మండల రజకసంఘం అధ్యక్షులు కొలిపాక నారాయణ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ..ఆమే చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దార్ల రామమూర్తి, పింగిలి రజితశ్రీనివాస్‌లతోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన రజకసంఘం కార్యవర్గం, కుల పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని భౌతికాయానికి ఎమ్మెల్యే నివాళ్ళు

ఇనుగుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని అయ్యగారిపల్లి గ్రామ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మామిడి జనార్దన్ తండ్రి మృతుడు మాజీ ఎంపిటిసి మామిడి వెంకయ్య (65) అనారోగ్యంతో మృతిచెందటంతో స్థానిక ఎమ్మెల్యే డా.మురళినాయక్ మృతుని భౌతికాయాన్ని సందర్శించి పూలమాల వేసి ప్రగాఢసానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల,గ్రామ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శించిన ప్రముఖులు

భీమదేవరపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :

మేజర్ గ్రామపంచాయతీ ముల్కనూర్‌లో బాధితులను రాజకీయ ప్రముఖులు పరామర్శించారు. మంగళవారం రోజున బిఆర్ఎస్ కార్యకర్త అయిన గిరిబోయిన అరుణ్ అనారోగ్యంతో అభివృద్ధి చెందడంతో పాటు మాజీ ఎంపీటీసీ అప్పని పద్మ బిక్షపతి తల్లి మృతి చెందిన విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే సతీష్, మాజీ జడ్పీ చైర్మన్ సుధీర్ పరామర్శించి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కుల అనిత, రమేష్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మండల సురేందర్, మాజీ సర్పంచ్ రాజుకుమార్, రాజిరెడ్డి, దార్నా శ్రీనివాస్, మాడుగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీనగర్ వినాయక మంటపంలో మహా అన్నదానం

హసన్ పర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 66వ డివిజన్ హసన్ పర్తి గాంధీ నగర్‌లో ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద మంగళవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన లావణ్య చికెన్ సెంటర్ యజమాని గోపీరాజు యాదగిరి లక్ష్మి, వారి కుమారుడైన గోపరాజు రాజేష్ ఏర్పాటు చేసిన ఈ మహా అన్నదాన కార్యక్రమంలో డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని భగవంతుని ప్రసాదాన్ని స్వీకరించారు. సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన గోపరాజు యాదగిరి లక్ష్మీ దంపతులను వినాయక మండప నిర్వాహకులు అభినందించారు. భగవంతుడిపై ఉన్న భక్తిని చాటుకుని మార్గాలలో అన్నదాన కార్యక్రమం ఒకటని పురోహితులు ధనగం రమేష్ తెలిపారు. కమిటీ అధ్యక్షుడు దికొండ బిక్షపతి, వెంకటస్వామి, చెన్నూరి శ్రీకాంత్, శ్రీనివాస్, అరెలే నాగరాజ్, ఎలిగేటి వెంకటేశ్వర్లు,పాల్గొన్నారు.

## కళలను ఇంకా ఆదరించాలి

**-కళాకారులను ప్రోత్సహించాలి**

**-మయూరి నాట్య కళాక్షేత్రం వేడకల్లో వేదాంతం రాదేశ్యామ్**

ప్రభాతవార్త-సుబేదారి:



విశ్వజననీ యమైన కళలను, ఆదరిస్తూ కళాకారులను మరింతగా ప్రోత్సహిం చాల్సిన ఆవశ్యకత ఉందని ప్రఖ్యాత నాట్యచార్యులు, రాష్ట్రపతి అవార్డు గ్రహీత, కూచిపూడి అగ్రహారంకు చెందిన డాక్టర్ వేదాంతం రాధేశ్యామ్ అన్నారు. సోమవారం రాత్రి నగరంలోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నేత్ర పర్వంగా జరిగిన మయూరి నాట్య కళాక్షేత్రం 17వ వార్షికోత్సవ వేడుకల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రముఖ నటుడు కళాకారుడు రిటైర్డ్ విద్యాశాఖ అధికారి బూర విద్యాసాగర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రాధేశ్యామ్ మాట్లాడుతూ కూచిపూడి నృత్యం విశ్వవ్యాపితం అయిందన్నారు. కలలకు భాషా, ప్రాంతీయ బేదాలు ఉండవని చెబుతూ అన్ని మెలకువలను నేర్చుకొని నృత్య రంగంలో రాణించేందుకు కృషి చేయాలన్నారు. కలలకు కాణాచి అయిన ఒరుగల్లులో దశాబ్దాన్నార కాలంగా వందలాది చిన్నారులను నాట్యరంగంలో తీర్చిదిద్దుతున్న కుండె అరుణ రాజ్‌కుమార్‌ను ఆయన ప్రశంసించారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లలకు చదువులతో పాటు ఇతర రంగాలలోనూ ప్రోత్సహించాలన్నారు. బూర విద్యాసాగర్ గౌడ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ కళాకారులుగా రాణిస్తూ భవిష్యత్ కళాకారులను తయారు చేసేందుకు కృషి చేయాలన్నారు. వందలాది మంది నాట్య కళాకారులను తయారు చేస్తున్న కుండె అరుణ అభినందనీయురాలన్నారు. ఈ వేడుకల్లో దేవాదాయ శాఖ సహాయ సంచాలకులు రామల సునీత, చక్రవర్తి, హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డా.తరుణ్‌రెడ్డి, సంగీత కళాకారుల సంఘం అధ్యక్షుడు సీతాల రఘువేందర్, కిట్స్ కాలేజి సూపరిండెంట్ పొట్లపల్లి ప్రసాద్‌రావు, మేకల రమేష్, ఆలేటి శ్యాంసుందర్, పెండెం వేణు, మాధవరావు, టి.నరేందర్, పెరుమాండ్ల వెంకట్, భగవాన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పట్టా భూమిని సరిచేయాలి వేడుకోలు

పర్వతగిరి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

భూమి వివరాల్లో తప్పుగా సీలింగ్ పట్టా అని నమోదైన భూమి వివరాల్లో పట్టా భూమిగా సరి చేయాలని వడ్లకొండ గ్రామ రైతులు కన్నె రవీందర్, గుర్రాల సాంబయ్య ప్రభుత్వానికి వేడుకుంటున్నారు. వివరాల్లోకి వెళితే వడ్లకొండ గ్రామ శివారులో రైతు కన్నె రవీందర్ భూమి సర్వే నెంబర్ 156/1/1లో 12 గుంటలు, సర్వే నెంబర్ 145 /ఏ2లో 12 గుంటలు మొత్తం 24 గంటలు పట్టా భూమి కలదు. అలాగే అదే గ్రామానికి చెందిన గుర్రాల సాంబయ్య తండ్రి వెంకటయ్యకు సర్వే నెంబర్ 82/ఏ, 82/ఏ/1, 85/ఏ/2, 86సీ సర్వే నెంబర్లలో కలిపి మొత్తం 36 గుంటల పట్టా భూమి కలదు. వీరు ఇద్దరు రైతుల భూమి ఖాతా నెంబర్ ప్రకారం పాస్ బుక్ జారీ చేయబడినది కానీ పట్టా పాస్ బుక్ నందు భూమి వివరణలో తప్పుగా సీలింగ్ పట్టా అని నమోదయింది. భూమి వివరణలో పట్టా భూమిగా సరి చేయాలని 2022 సంవత్సరం నుండి నేటి వరకు దాదాపు మూడు సంవత్సరాలు రెవెన్యూ ఆఫీసు కలెక్టర్ ఆఫీసు చుట్టూ తిరుగుతూ పలుమార్లు అర్జీలు పెట్టిన సమస్య పరిష్కారం కావడం లేదు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలు మాకు శాపాలుగా మారాయి. ప్రభుత్వం మారితే నా సమస్య పరిష్కారం అవుతుందని ఆశతో కాంగ్రెస్ పార్టీకి ఓటేసి గెలిపించుకున్నామని, ఇప్పటికైనా ముఖ్యమంత్రి మా సమస్య గుర్తించి ధరణిని రద్దు చేసి మా సమస్య పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## శాయంపేట తహసీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన కాంగ్రెస్ నాయకులు

శాయంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



శాయంపేట తహసీల్దార్‌గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన కల్వల సత్యనారాయణను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా బుచ్చిరెడ్డి మాట్లాడుతూ మండల ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని తహసీల్దార్‌కు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటిసి చల్ల చక్రపాణి, మాజీ ఎంపీపీ బాసని చంద్రప్రకాష్, పరకాల ఏఎంసి మాజీ చైర్మనన పోతేపల్లి శ్రీనివాస్ రెడ్డి, మండల నాయకులు మారెపెల్లి రవీందర్, చిందం రవి, దుబాసి కృష్ణమూర్తి, వైనాల కుమారస్వామి, నిమ్మల రమేష్, మారెపెల్లి కట్టయ్య, తడక కుమారస్వామి, డిటి రెడ్డి, లడే రాజకుమార్, మారెపెల్లి వరదరాజు, జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

రాయపర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:



తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ కార్యా లయంలో భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తికోసం పోరాడిన తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతిని పార్టీ మండల అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. కార్యక్రమంలో రవీందర్‌రెడ్డి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ స్ఫూర్తితోనే తెలంగాణ సాధించుకున్నామని, భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి కోసం జరిగిన సాయుధ రైతాంగ పోరాటాన్ని రగిలించిన అగ్నికణం, ఆడది అంటే అబల కాదు సబల అని నిరూపించిందని, దాస్య విముక్తి కోసం భూస్వాములతోపోరాడి అమరులైన బహుజన ఆత్మగౌరవ ప్రతీక, స్వేచ్ఛ స్వాతంత్ర కోసం ప్రణాలు అర్పించి చరిత్రలో నిలిచిపోయిన పోరాట యోధుల ఆశయాలు కొనసాగిస్తామన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు భూక్య సమ్మయ్య, మండల యూత్ అధ్యక్షులు ఎండి. మహమూద్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిర్ర మల్లయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు నాగేశ్వర్‌రావు, జిల్లాఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు గబ్బేట బాబు, రాయపర్తి పట్టణ అధ్యక్షుడు మచ్చ రమేష్, టౌన్ ప్రధాన కార్యదర్శి సోడెపు శ్రీనివాస్, ముఖ్యనాయకులు సరికొండ కృష్ణరెడ్డి, ఇల్లందుల భగవాన్, గారె భిక్షపతి, చిర్ర మల్లయ్య, ఉల్లినర్సయ్య, రఫీ, నరసింహమూర్తి, రామా, మచ్చ రాములు, యూత్‌నాయకులు పీరని ప్రవీణ్, కోతి కళ్యాణ్ పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే కెఆర్. నాగరాజు**

ఐనవోలు, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్.నాగరాజు అన్నారు. మంగళవారం మండలకేంద్రానికి సమీపంలో ఉన్న మల్లికార్జున ఫంక్షన్‌హాల్‌లో తహసీల్దార్ విక్రమ్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే నాగరాజు ముఖ్య అతిథిగా హాజరై పలు గ్రామాలకు చెందిన 79మంది లబ్దిదారులకు సుమారు 79లక్షల 9వేల 164రూపాయల విలువగల చెక్కులను పంపిణీచేశారు. అలాగే పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన 70మంది లబ్దిదారులకు సీఎం సహాయ నిధికింద మంజూరైన రూ.18లక్షల 95వేల విలువగల చెక్కులను ఎమ్మెల్యే అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు మహిళలకు ఉచితంగా బస్సుప్రయాణం, లక్షల రైతు రుణమాఫీ చేసిందన్నారు. త్వరలోనే ఎన్నికల మేనిఫెస్టోలోఇచ్చిన హామీలు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపిడీఓ శ్రీనివాస్, డిప్యూటీ తహసీల్దార్ అనిల్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లయ్య, మాజీసర్పంచ్‌లు కత్తి దేవేందర్, జన్నుకుమారస్వామి, నాయకులు పొలెపల్లి బుచ్చిరెడ్డి, కొత్తూరు సునీల్, యాకర సాంబయ్య, జెట్టబోయిన రాజు, అనుముల రవి, బొల్లెపల్లి మధు, మునిగాల సమ్మయ్య, చందర్, కుమారస్వామి, రాజు, సంపత్ పాల్గొన్నారు.

## కళ్యాణలక్ష్మీ, షాదీముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

హసన్ పర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:

హసన్ పర్తి మండల కేంద్రంలోని ఎర్రగట్టు శ్రీ వెంకటేశ్వర స్వామి నందు ఐనవోలు మండల పరిధిలోని పలు గ్రామాలలోనిక కళ్యాణ లక్ష్మీ, షాదిముబారక్ 152 మంది లబ్ధిదారులకు సుమారు రూ.1,00,52,632 విలువ గల చెక్కులను వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కెఆర్.నాగరాజు పంపిణీ చేశారు. అనంతరం మండల పరిధిలోని పలు గ్రామాలలో అనారోగ్యానికి గురైన వారు సీఎంఆర్ఎఫ్‌కు దరఖాస్తు చేసుకోగా మంజూరైన 110 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు సుమారు రూ.32,28,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పేదలను అభివృద్ధి చేయడమే మా ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పోరెడ్డి మహేందర్ రెడ్డి, ఎల్లపూర్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నేదునూరి సునీల్, 55వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రజిత వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ కేతపాక సునీత, రాజు, ఎర్ర ప్రకాష్, నేదునూరి శ్రీనివాస్, బషబోయిన కుమారస్వామి, బన్నీ యాదవ్, గోలి వెంకటరంగారెడ్డి, మధుసూదన్ రెడ్డి, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్‌ఫామ్ సాగుతో అధిక దిగుబడులు

## జిల్లా ఉద్యాన,పట్టు పరిశ్రమ అధికారి జినుగు మరియన్న





మహబూబాబాద్, సెప్టెంబర్10, ప్రభాతవార్త

ఆయిల్‌ఫామ్ పంట సాగుతో రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని మహబూబాబాద్ జిల్లా ఉద్యానవన, పట్టుపరిశ్రమ శాఖ అధికారి జినుగు మరియన్న అన్నారు. మంగళవారం వారు మాట్లాడుతూ గడపగడపకు ఆయిల్ ఫామ్ సాగు మనందరి కర్తవ్యం అన్నారు. ఆయిల్‌ఫామ్ తోటలో అంతర పంటల ద్వారా ఆదాయం పొందవచ్చన్నారు. ఇతర పంటలతో పోల్చుకుంటే ఆయిల్‌ఫామ్ పంట సాగుతో అధిక లాభాలు పొందవచ్చని ఈ పంటకు కోతులు, కుక్కల బెడద లేదన్నారు. పామాయిల్ తోటలకు ప్రభుత్వం రాయితీలను కల్పిస్తుందన్నారు. ఎకరానికి ఆయిల్‌ఫామ్ పంట సాగుకు ఎరువులు, అంతర పంటలను కలుపుకొని మొదటి నాలుగు సంవత్సరాలకు గాను బిందు సేద్యంతో కలిపి రూ.50918/- రూపాయలను ప్రభుత్వం రాయితీ కల్పిస్తుందన్నారు. రైతులు వెంటనే పంటమార్పిడి చేసుకొని ఆయిల్‌ఫామ్ తోట సాగు చేసి ఒక ఎకరానికి రూ.లక్ష ఆదాయం పొందాలని తద్వారా మీ కుటుంబం ఆర్థికంగా ఎదుగవచ్చని రైతులకు సూచించారు.

## లోక్‌అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలి

### జూనియర్ సివిల్‌జడ్జి ఇ.సుచరిత

జనగామ టౌన్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించేలా పోలీసులు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత తెలిపారు. జనగామ జిల్లా కోర్టు ప్రాంగణంలో ఈనెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని మంగళవారం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత జనగామ జిల్లాలోని అన్ని మండలాల పోలీసు అధికారులతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఇ.సుచరిత పెండింగ్‌లో ఉన్న క్రిమినల్ కేసులు, కాంపౌండబుల్ కేసులు పరిష్కరించుటకు సైబర్ క్రైమ్ కేసులు, ట్రాఫిక్ చలాన్‌కేసులు, డ్రంక్ అండ్ డ్రైవ్, నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్ యాక్టు కేసులు మొదలైన కేసుల్లో పోలీసు అధికారులకు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈసందర్భంగా జాతీయ లోక్ అదాలత్‌లో ఎక్కువ కేసులు పరిష్కరించాలని పోలీసులకు తెలియచేశారు.




# ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

పాలకుర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో వీరనారి చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకమని నియోజకవర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. మండలకేంద్రంలో ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం ఐలమ్మ కాంస్యవిగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అమరుల యాదిలో శౌర్యయాత్ర సభ పాలకుర్తికి చేరుకోని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట నాటికను ప్రదర్శించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీపీఎం మండల కార్యదర్శి మాచర్ల సారయ్య అధ్యక్షత వహించగా ఎమ్మెల్యే యశ్విస్వినిరెడ్డి పాల్గొని మాట్లాడుతూ గత పదేళ్లుగా రాష్ట్రం రాచరిక భూస్వామ్య పద్ధతిలో పరిపాలన కొనసాగిందన్నారు. నియోజకవర్గంలో అభివృద్ధి పెండింగ్‌లో ఉన్న రిజర్వాయర్‌పనులు పూర్తిచేస్తానని, ప్రభుత్వ పరంగా ఐలమ్మ భవనం నిర్మాణం చేస్తామని తెలిపారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి మాట్లాడుతూ రైతాంగ సాయుధ పోరాటంలో ప్రాణాలను కమ్యునిస్టులు బలిదానంచేసి తెలంగాణ ప్రాంతంలో జాగీర్దార్లు భూస్వాముల వద్ద ఉన్న లక్షల భూములు పేదలకు పంచిందని తెలిపారు. దేశంలో భూసంస్కరణల చట్టం వచినచందని, చరిత్రను వక్రీకరిస్తున్న బీజేపీ తప్పుడు పద్ధతులను ప్రజలు ఎండగట్టాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్, రాపర్తిసోమయ్య ఇరి అహల్య, కట్ట నరసింహ, ఆనంద్, బూడిదగోపి, రమేష్, సోమన్న,యాకయ్య, కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర ఓబీసీ ప్రధాన కార్యదర్శి పులిగణేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షులు గిరగాని కుమార్, భైరుభార్గవ్, చక్రాల రఘు, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, ఏదునూరి మదర్, పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగయ్య, పోగుశ్రీను పాల్గొన్నారు.

# పెండింగ్ కేసులు ఎక్కువమొత్తంలో పరిష్కారమయ్యేదిశగా కృషిచేయాలి



జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ

జనగామ టౌన్, ప్రభాతవార్త :

జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న, రాజీపడతగ్గ కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించేందుకు తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ వివరించారు. ఈనెల 28న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్రశర్మ మంగళవారం జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్‌జడ్జి సి.విక్రమ్, డీసీపీ బి.రాజమహేంద్ర నాయక్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలగందుల చంద్రరుషి లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా జాతీయ లోక్ అదాలత్‌లో పెండింగ్‌లో ఉన్న రాజీపడ తగిన కేసులను ఎక్కువ మొత్తంలో పరిష్కరించుకోవడానికి తీసుకోవాల్సిన కార్యక్రమాల గురించి ప్రధాన న్యాయమూర్తి డి.రవీంద్ర శర్మ వారికి వివరించారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఎలాంటి సమస్యలు ఉన్నా జిల్లా న్యాయసేవా అధికారి సంస్థ, జనగామ కోర్టు ప్రాంగణంలో ఉన్న కార్యాలయాన్ని సంప్రదించాలని తెలియచేశారు. అనంతరం డీసీపీ రాజమహేంద్రనాయక్ మాట్లాడుతూ క్రిమినల్, కాంపౌండ్ పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించుకోవడానికి పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి కృషిచేస్తామని తెలిపారు. అదేవిధంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎలగందుల చంద్ర రుషి మాట్లాడుతూ కేసులు పరిష్కరించుకునేందుకు న్యాయవాదుల తరపునుంచి ఎక్కువ మొత్తంలో కేసులు పరిష్కరించేందుకు గాను కృషిచేస్తామన్నారు. అనంతరం జిల్లా న్యాయ అధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి సి.విక్రమ్ మాట్లాడుతూ ఈనెల 28న జాతీయ లోక్ అదాలత్‌ను పురస్కరించుకుని ప్రతీరోజు సెటిల్మెంట్ జరుగునని, ప్రీ లోక్ అదాలత్ జరుగునని, అందరూ ఈఅవకాశాన్ని ఉపయోగించుకోవాలని తెలియచేశారు.

# క్రయ విక్రయాలలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు



వ్యవసాయ శాఖ మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్

కాటారం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

కాటారం వ్యవసాయ శాఖ డివిజన్ పరిధిలోని అన్ని డిసిఎంఎస్‌లు, కెడిసిఎంఎస్‌లు, పిఏసిఎస్‌లు క్రయ విక్రయాలలో అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవని వ్యవసాయ శాఖ మహదేవపూర్ ఏడిఏ కె.శ్రీపాల్ అన్నారు. మంగళవారం కాటారం మండలంలోని మహదేవపూర్ ఏడిఏ శ్రీపాల్ ఆధ్వర్యంలో ఫెర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఎరువులకు సంబంధించి స్టాక్ వివరాలు, అమ్మకాలు రిజిస్టర్‌లు మరియు సంబంధించి పత్రాలను తనిఖీ చేసి, వారికి తగు సూచనలు ఇస్తూ ఇట్టి విషయాలలో అక్రమాలకు పాల్పడినట్లయితే తగు చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలలో కాటారం మండల వ్యవసాయాధికారి ఎస్.పూర్ణిమ, విస్తరణాధికారి రాజన్న తదితరులు పాల్గొన్నారు.

## గణనాథునికి ప్రత్యేకపూజలు నిర్వహించిన ఝాన్సీరెడ్డి

రాయపర్తి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :

రాయపర్తి మండలం గటికల్ గ్రామంలో గణపతి నవరాత్రిఉత్సవాల సందర్భంగా గట్టికల్ గ్రామకమిటీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన మహా అన్నదాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాలకుర్తి కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈసందర్భంగా విఘ్నేశ్వరునికి ప్రత్యేకపూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ గణనాథుడి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, రైతులపంటలు బాగా పండి ప్రజలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరంగ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్‌పార్టీ కార్యాలయాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. గ్రామంలోకి వస్తున్న ఝాన్సీ రెడ్డికి ప్రజలు మహిళలు కోలాటం, సాంస్కృతిక నృత్యాలతో మంగళహారతులతో అడుగు అడుగున ఘనస్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పర్యటించి రైతుల పంట పొలాల దగ్గరికి వెళ్లి అకాల వర్షానికి జరిగిన నష్టాన్ని రైతులను అడిగి తెలుసుకొన్నారు. రైతులు ఎవరూ అధైర్యపడవద్దని, ప్రభుత్వం అన్నివిధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. కార్యక్రమంలో బ్లాక్ అధ్యక్షులు హమ్యనాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామపార్టీ అధ్యక్షులు మేరుగు సంతోష్, గ్రామపార్టీ మాజీ అధ్యక్షులు నరసింహుల రామ్మూర్తి, చెవ్వ వెంకన్న, మండల ముఖ్యనాయకులు, గణపతి ఉత్సవ కమిటీ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



# సికెఎం కళాశాలలో ఎన్‌సిసి ప్రవేశాల ఎంపిక

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త:**
వరంగల్ దేశాయిపేటలోని సికెఎం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్సు కళాశాలలో ప్రథమ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు మంగళవారం పదో బెటాలియన్ కమాండింగ్ ఆఫీసర్ కర్నాల్ రామదురై ఆదేశాల మేరకు ఎన్‌సిసి ప్రవేశాల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శశిధర్‌రావు మాట్లాడుతూ ఎన్‌సిసిలో సీటు సంపాదించడం ద్వారా మానసిక దృఢత్వం, శారీరక దృఢత్వం మెరుగుపడి చదువు మీద ధ్యాస పెడతారని అలాగే బితో పాటు సి సర్టిఫికేట్ ఎన్‌సిసి ద్వారా పొందడం వల్ల ఎన్‌సిసి విద్యార్థులు పోలీసు శాఖకు చెందిన బిఎస్ఎఫ్, సిఆర్‌పిఎఫ్, సిఐఎస్ఎఫ్, ఎఆర్, ఎన్ఎస్‌జి, ఎస్ఎస్‌బి వివిధ కాంపిటీటివ్ ఎగ్జామ్స్‌లో ప్రత్యేక రిజర్వేషన్లు ఉంటాయని ఆర్మీలో అయితే రాత పరీక్ష లేకుండానే ఉద్యోగాలు పొందవచ్చునని తెలిపారు. కాబట్టి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని కళాశాలకు విధిగా వచ్చి ఎన్‌సిసిలో జరిగే కార్యక్రమాలకు హాజరు కావాల్సిందిగా విద్యార్థులకు తెలిపారు. ఈ ఎన్‌సిసి ఎంపిక ప్రక్రియలో భాగంగా 100 మంది విద్యార్థులు హాజరు కాగా అందులో 42 మందిని సెలెక్ట్ చేయడం జరిగిందని, వీరికి రన్నింగ్, ఫిజికల్ టెస్ట్, రాత పరీక్ష ద్వారా స్క్రీనింగ్ చేసే ఎంపిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ధరానమరెడ్డి, లైబ్రరీ అనిలన్, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్ కుమార్, సూపరింటెండెంట్ శ్రీనివాస్, పదో బెటాలియన్ బిహెచ్ఎం ప్రదీప్ మానే, హవల్దార్ బాషా, హవల్దార్ డిజి కుమార్, సీనియర్ క్యాడెట్స్ సూర్య, ఉదయ్, నిహిత్, సాయి, భాను తదితరులు పాల్గొన్నారు.









## వ్యవసాయ అధికారుల క్షేత్ర సందర్శన



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండలంలో వ్యవసాయ అధికారులు క్షేత్ర సందర్శన నిర్వహించారు.మండల వ్యవసాయ విస్తరణ అధికారి జైసింగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ వ్యవసాయ పరిశోదన స్థానం శాస్త్రవేత్తలైన డా.వీరన్న,శ్రావణ్ హరి,అశ్విని పరకాల డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు వంగ రవిందర్,పరకాల వ్యవసాయ అధికారి శ్రీనివాస్, విస్తరణ అధికారులు రజాక్,రాకేష్,రామక్రిష్ణ పాల్గొన్నారు. ఇందులో భాగంగా వరి,పత్తి,మిర్చి పంటలలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొన్నారు.

# కిలాడీ లేడీ అరెస్ట్

## వరంగల్ ఎసిపి నందిరాం నాయక్

**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
వరంగల్ ఎంజిఎం ఆస్పత్రిలో సోమవారం ఔట్‌సోర్సింగ్ ఉద్యోగిని కొట్టిబలవంతంగా డబ్బులు లాక్కున్న కిలాడీ లేడీని మట్టెవాడ పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. వివరాల్లోకి వెళ్తే.. బిల్ల సుమలత అనే మహిళ 15 సంవత్సరాలుగా ఎంజిఎంలో ఔట్ సోర్సింగ్‌గా చేస్తుంది. రెండు సంవత్సరాలుగా పేషెంట్ కేర్‌గా ఉద్యోగం చేస్తుంది. ఈ క్రమంలో సోమవారం తన మధ్యాహ్నం షిఫ్టు విధుల్లో భాగంగా బయోమెట్రిక్ థంబు పెడుతుండగా ఆలకుంట రాజమ్మ సదరు ఉద్యోగిని బిల్ల సుమలతను అడ్డుకుని రెండు లక్షలు ఇస్తావా లేదా, ఈ జీఓ తీసుకొచ్చిందే తానేని, రెండు లక్షలు ఇవ్వకుంటే చంపుతానంటూ తాను తెచ్చుకున్న చైన్‌గా సదరు మహిళను విచక్షణరహితంగా కొట్టింది. కాగా సుమలతకు ఆపెండిక్స్ ఆపరేషన్ అయి 9కుట్లు పడి బాధపడుతున్నా కూడా పొట్టపై చేతులతో ఇష్టం వచ్చినట్టు కొడుతూ ఆమె వద్ద ఉన్న పదివేల రూపాయలు లాక్కుని, ఆమె మొబైల్ కింద పడేసింది. కాగా సుమలత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితురాలైన ఆలకుంట రాజమ్మను అరెస్ట్ చేసి ఆమె వద్ద నుంచి వెయ్యి రూపాయలు, దాడికి ఉపయోగించిన చైన్‌ను స్వాధీన పరుచుకున్నారు. ఆమెను రిమాండ్‌కు పంపినట్టు మట్టెవాడ ఇన్స్‌పెక్టర్ తుమ్మ గోపి తెలిపారు.




## చాకలి అయిలమ్మ వర్దంతి



**నడికూడ,ప్రభాతవార్త:**
నడికూడ మండల కేంద్రంలో రజక సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ పోరాట యోదురాలు చాకలి అయిలమ్మ వర్దంతిని నిర్వహించారు.నడికూడ రజక సంఘం సభ్యులు పాల్గొని చాకలి అయిలమ్మ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## 25 కిలోలు లడ్డు అందజేసిన సిఎంఆర్ షాపింగ్ మాల్ యాజమాన్యం



**పోచమ్మ మైదాన్ కార్పొరేషన్, ప్రభాతవార్త**
వరంగల్ నగరంలోని కాశీబుగ్గ వర్తకసంఘం వారు గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా సిఎంఆర్ షాపింగ్ మాల్ హన్మకొండ వారి స్టోర్ మేనేజర్ వెంకట రమణ ఆధ్వర్యంలో 25 కిలోల లడ్డును కాశీబుగ్గ వర్తక సంఘం వారికి అందజేశారు. లడ్డును, 60 కిలోల పులిహోర ప్రసాదాన్ని పూజ అనంతరం భక్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు గుండేటి కృష్ణమూర్తి, గుండేటి నరేందర్ కుమార్, వడిచర్ల సదానందం, గుళ్లపల్లి రాజ్‌కుమార్, ఒరుగంటి కొమరయ్య, మండల శ్రీరాములు, బిట్ల చక్రపాణి, గోరంట్ల మనోహార్, కుసుమ నగేష్, వంగరి రాంప్రసాద్, బొమ్మగాని కృష్ణమూర్తి, వేముల నాగరాజు, దుస కృష్ణ, దాసి శివకృష్ణ, లింగబత్తుల ఆనంద్, ములుక సురేష్, గాదె జగన్, పసునూటి శ్రీకాంత్, మండల చందు, గాజుల రాజేష్, గుండుసత్యనారాయణ, కూరపాటి సతీష్, గాదె సతీష్, వంగ ఐలయ్య, కాశీబుగ్గ వర్తక సంఘం కార్యవర్గ సభ్యులు గణపతి నవరాత్రి ఉత్సవాల కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### బెస్తగూడెంలో వైద్య శిభిరం

**మంగపేట సెప్టెంబర్10, ప్రభాతవార్త**
మంగపేట మండలంలోని చుంచుపల్లి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న బెస్తగూడెంలో గ్రామంలో మంగళవారం ఇంటింటా ఫీవర్ సర్వే, డ్రైడే, వైద్య శిభిరాన్ని నిర్వహించినట్లు వైధ్యురాలు యమున తెలిపారు . జ్వరంతో బాదపడుతున్న వారికి రక్త నమోనాలను సేకరించి పరీక్షలు చేసి మందులు అంది ంచారు. ఈసందర్బంగా యుమున మాట్లాడుతూ వర్షాకాలంలో వ్యాధులు ఎక్కువగా వ్యాప్తి చెందుతాయని ఈకాలంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రత గురించి వివరించారు. ఇంటి చుట్ట ప్రక్కల ప్రదేశాల్లో చెత్తను తొలగించాలని, నీటి నిల్వలను తొలగించాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని కలుశిత నీళ్ళు త్రాగితే వ్యాధులు ఎక్కువగా వచ్చే అవకావం ఉందని ఆమె సూచించారు. అదే విధంగా బాలికల ఆశ్రమ పాఠశాలలో వైద్య శిభిరాన్ని నిర్వహించారు. వారికి వైద్య పరీక్షలు నిర్వహించారు సమస్య ఉన్న వారికి మందులు అందించారు. అక్కడే ఉన్న వార్డెన్‌ను పిలిచి హాస్టల్ చుట్టు ప్రక్కల ప్రదేశాల్లో ఉన్న చెత్త చెదారాన్ని తొలగించాలని శుబ్రమైన త్రాగునీరు, మంచి ఆహారాన్ని అందించాలని ఆమె సూచించారు. ఎవరికైనా అనారోగ్యంతో ఉంటే వెంటనే వైద్యశాలకు తీసుకురావాలని సూచించారు.



# వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి

**హన్మకొండ జిల్లా బ్యూరో-ప్రభాతవార్త**
వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్థంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు.హనుమకొండ న్యూశాయంపేట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి రాష్ట్ర శాసన మండల చైర్మన్ బండా ప్రకాష్, వరంగల్ ఎంపీ కడియం కావ్య, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, హనుమకొండ వరంగల్ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, డాక్టర్ సత్యశారద, అదనపు కలెక్టర్లు వెంకట్ రెడ్డి, సంధ్యారాణి తదితరులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్ మాట్లాడుతూ ప్రజలను అనేక ఇబ్బందులు గురిచేసిన నిజాం,పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన ధీశాలి చాకలి ఐలమ్మ అని అన్నారు.దిక్కార పతాక చాకలి ఐలమ్మ అని అన్నారు.వరంగల్ ఎంపి డాక్టర్ కడాయం కావ్య మాట్లాడుతూ ఆనాటి పాలకుల నిరంకుశత్వానికి వ్యతిరేకంగా వీరనారి చాకలి ఐలమ్మ తన ధీరత్వాన్ని చూపించారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు,ప్రజలు పాల్గొన్నారు.

### చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకం:ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి

భూమికోసం భుక్తికోసం వెట్టిచాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటాలు స్ఫూర్తిదాయకమని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం ఐలమ్మ వర్ధంతి సందర్భంగా హనుమకొండ న్యూశాయంపేటలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలువేసి ఘనంగా నివాళులర్పించారు.





# లబ్ధిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**పాలకుర్తి, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :** పాలకుర్తి మండలకేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో 81మంది లబ్దిదారులకు రూ.81,09,396విలువ గల కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులను ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి మంగళవారం అందచేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నాయకులు రాజకీయ కక్షసాధింపుతో అర్హులైన లబ్దిదారాలకు పథకాలను అడ్డుకున్నారని అన్నారు. రానున్న కాలంలో పేదలకోసం మరిన్ని కార్యక్రమాలు చేపడుతామని, కాంగ్రెస్‌పార్టీ,



సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ప్రజల కండ్లలో ఆనందం చూడడమే ప్రధాన లక్ష్యం అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యపు పాలన వల్ల రాష్ట్ర ఖజానా భారీగా దెబ్బతినడంతోనే తులం బంగారం అందించలేకపోతున్నామని, వారి దోపిడీని ఎండగట్టి పారదర్శక పాలన అందిస్తామన్నారు. రాష్ట్రంపై బీఆర్ఎస్‌పార్టీ మోయలేని భారాన్ని పేసి ప్రజల భవిష్యత్‌ను ప్రశ్నార్థకం చేసిందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో రాములు, తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు, పార్టీ ముఖ్యనాయకులు, యూత్‌నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్

**జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :**



జనగామ జిల్లాకేంద్రంలో జరిగిన ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ప్రధానోపాధ్యాయుల సంఘ రాష్ట్ర కార్యదర్శిగా బుర్ర రమేష్‌ను ఎన్నుకున్నట్లు హెడ్మాస్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు మురళీధర్ గౌడ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా బుర్ర రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కార్యదర్శిగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల శ్రేయస్సుకు, పాఠశాలల బలోపేతానికి తనవంతు కృషిచేస్తానని తెలిపారు. పీఎస్ హెడ్మాస్టర్లకు గెజిటెడ్ హోదా కల్పించాలని డిమాండ్‌చేశారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులను (ఎంపీఈఓ) మండల పరిషత్ ఎడ్యుకేషన్ ఆఫీసర్‌గా, (ఎంఎన్ఓ) మండల నోడల్ ఆఫీసర్‌గా పదోన్నతులు కల్పించి పాఠశాలల తనిఖీ చేసే అధికారాన్ని కల్పించాలని కోరారు. పాఠశాల సముదాయకేంద్రాల(స్కూల్ కాంప్లెక్స్) కు బదులు గతంలో మాదిరిగా టీసీ సెంటర్లను పునరుద్దరించి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆయా టీసీ కేంద్రాల పరిధిలోని ఉపాధ్యాయుల, సిబ్బంది జీతభత్యాలు చేసే విధంగా డీడీఓ బాధ్యతలు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఇందుకు సంబంధించిన మెమోరాండాన్ని త్వరలో రాష్ట్ర విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్‌కు అందచేయనున్నట్లు తెలియచేశారు.

## బీజెవైఎం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా క్రాంతికుమార్

**జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :** భారతీయ జనతా యువమోర్చ (బీజెవైఎం) జనగామ అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా ఆకుల క్రాంతికుమార్‌ను నియమిస్తున్నట్లు బీజేపీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈసందర్భంగా ఆకుల క్రాంతికుమార్ మాట్లాడుతూ తనను బీజెవైఎం అసెంబ్లీ నియోజకవర్గ కన్వీనర్‌గా



నియమించినందుకు గాను పార్టీ జిల్లా అధ్యక్షులు దశమంత్‌రెడ్డితోపాటుగా తన ఎన్నికకు సహకరించిన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం క్రాంతికుమార్ మాట్లాడుతూ బీజేపీ సిద్ధాంతం, ఆదర్శాలకు అంకితమై నీతి నిజాయితీ, నిబద్ధత, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో వ్యవహరిస్తానని, సహచర కార్యకర్తలు, పార్టీ కమిటీలతో కలిసి అన్ని కార్యక్రమాల్లో పాల్గొంటానని తెలియచేశారు. అదేవిధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి ఉద్యమాలు చేపట్టడం ద్వారా పార్టీని సంస్థాగతంగా పటిష్టపరిచి అన్నివర్గాలలో మరింత విస్తరించడానికి కృషిచేస్తానని తెలియచేశారు.

## అంగన్వాడీలో పోషణ మాసోత్సవం

**పాలకుర్తి, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :**



పాలకుర్తి మండలకేంద్రం పూసల తండా గ్రామంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ తహిరబేగం పాల్గొని పోషణమాసం సందర్భంగా బరువు తక్కువగా ఉన్న పిల్లలకు న్యూట్రిషియన్ ఆహారం బాలామృతం, అలాగే గర్భిణీలకు, కిశోర బాలికలకు రక్తహీనతను నిరోధించేందుకు పలు సూచనలు చేశారు. పాలు, గుడ్లు, వంటి పౌష్టికాహారం తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి జి.గణేష్, కె.అనిల్,ఎం.శోభన్, అంగన్‌వాడీ టీచర్లు మీనా, భారతి, కీర్తి, ఎల్లేంద్ర, ఆశా, సరోజన తదితరులు పాల్గొన్నారు.

## పేదల పాలిటి సంజీవని ఆర్వీఎం హాస్పటల్

**బచ్చన్నపేట, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :** మండలంలోని ఆలింపూర్ గ్రామంలో తాజా మాజీ ఎంపీటీసీ మహమ్మద్ మసూద్ ఆధ్వర్యంలో ఆర్వీఎం హాస్పటల్ వారు ఉచిత వైద్యశిబిరంను మంగళవారం నిర్వహించారు.



ఈసందర్భంగా వివిధ విభాగాలకు చెందిన వైద్యులు గ్రామంలోని ప్రజలకు వైద్యపరీక్షలు నిర్వహించి మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే అవసరమైన వారికి శస్త్ర చికిత్స నిమిత్తం వారి వాహనంలో తీసుకెళ్లి ఉచితంగా శస్త్ర చికిత్స చేస్తామని తెలిపారు. ఈసందర్భంగా మసూద్ మాట్లాడుతూ ఈ ప్రాంత వాసులకు ఆర్వీఎం హాస్పటల్ పేదలకు సంజీవనిగా సేవలందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జ్యోతిభాస్కర్, మైనార్టీ నాయకులు ఎండి.నజీర్, పెదపాటి కర్ణాకర్, నిర్వాహకుడు గణేష్‌రెడ్డి, వైద్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మాదారంలో ఉచిత వైద్యశిబిరం

**రఘునాథపల్లి, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :**



మండలంలోని మాదారం గ్రామంలో మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ కమలహాసన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గ్రామస్తులైన 11మందికి డెంగ్యూ, మలేరియా వైద్యపరీక్షలు నిర్వహించగా అందులో అందరికి కూడా సాధారణ జ్వరం నిర్ధారణ అయ్యిందని తెలిపారు. అనంతరం వారికి మందులు అందచేశారు. ఈసందర్భంగా డాక్టర్ కమలహాసన్ మాట్లాడుతూ ప్రతీ ఒక్కరు తమ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వైరల్ జ్వరాలపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి వైద్యసిబ్బందిని సంప్రదించాలని తెలిపారు. మండల ప్రజలు డెంగ్యూ, మలేరియా లాంటి దోమల బారినపడకుండా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కార్యక్రమంలో సీహెచ్‌ఓ రామ్‌కిషన్, ఎంఎల్‌హెచ్‌పి లావణ్య, హెల్త్ అసిస్టెంట్స్ విష్ణువర్ధన్‌రెడ్డి, పండరి, ఏఎన్ఎంలు స్టెల్లా మేరి, అన్నపూర్ణ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## గణేష్‌యూత్ మహా అన్నదానం

**దేవరుప్పుల, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :** దేవరుప్పుల మండలకేంద్రంలో మంగళవారం గణేష్‌యూత్ ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో పసుల రాజు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈసందర్భంగా మంగళవారం సాయంత్రం భక్తులకు అన్నదానం చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో నాతి శ్రీనివాస్, అంబాల యాకన్న, నడిదే రాజు, పసుల రవి, ఆకుల సంతోష్, పలుసం వెంకటేశ్,పంధారబోయిన మధు, నీరటి క్రాంతి, కారుపోతుల సురేష్, కారుపోతుల వెంకటేష్, బొందుగుల నవీన్, నాతిరాజు, బేతి ప్రశాంత్, భక్తులు పాల్గొన్నారు.



# జనగామ వార్త



జనగామ టౌన్, పాలకుర్తి,దేవరుప్పుల,తరిగొప్పుల, లింగాలఘణపురం

## ఐలమ్మ విగ్రహానికి ఘన నివాళులు

**జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :**



జనగామ జిల్లాకేంద్రంలో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకల సందర్భంగా చాకలి వాడలో రజకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ విగ్రహానికి మంగళవారం ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి జనగామ పురప్రముఖులు మంత్రిసుమలత శ్రీశైలం, జక్కుల వేణుమాధవ్, ఉల్లెంగల నవ్యశ్రీ నర్సింగ్, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు వెననం సత్యనిరంజన్‌రెడ్డి చాకలిఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని వారు కొనియాడారు. కార్యక్రమంలో కురుమ సంఘం నాయకులు జయ మల్లేశ్‌గౌడ్, సంఘం నాయకులు మధుకర్, పద్మశాలి సంఘం నాయకులు దుడుక నవీన్, పట్టణ కులపెద్దమనుషులు పులివెందుల శివకుమార్, కృష్ణ, ఉల్లెంగుల నర్సయ్య, నర్సింగ్, సంఘం నాయకులు శ్రీనివాస్, మధు, కొలిపాక నరసింహులు, ఎదునూరు సారయ్య, పులివెందుల రాజు, అశోక్, కొత్తకొండ యాదగిరి, కొలిపాక లక్ష్మణ్ రాజయ్య, మహిళా సంఘం నాయకురాలు ఉల్లెంగల రమ, పద్మ, నర్సమ్మ తదితరులు పాల్గొని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

## జిల్లా స్థాయి దివ్యాంగుల కమిటీ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

**జనగామ టౌన్, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :** జనగామ జిల్లాస్థాయిలో దివ్యాంగుల కమిటీని ఏర్పాటు చేసేందుకు గాను దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనగామ జిల్లాస్థాయిలో నమోదైన సంస్థల నుంచి చట్టంలోని షెడ్యూల్‌లో నిర్దేశించిన ఐదురకాల వైకల్య వర్గాల నుంచి వర్గానికి ఒక్కొక్కరు చొప్పున రెండేళ్ల కాలపరిమితికి గాను దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. వివిధ రంగాలలో నిర్దిష్టమైన వైకల్యం గల దివ్యాంగులలో పరిజ్ఞానం అనుభవం కలిగిన ఐదుగురిలో ఒకరు మహిళ అభ్యర్థి, ఒకరు షెడ్యూల్ కులం (ఎస్సీ)వర్గానికి చెందిన అభ్యర్థి లేక షెడ్యూల్ తెగలు(ఎస్టీ) వర్గానికి చెందిన అభ్యర్థి నుంచి రెండేళ్ల కాలపరిమితి గాను దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. అభ్యర్థులు పూర్తి వివరాలతో పాటు వారికి సంబంధించిన ప్రశంసపత్రాలను జతపరిచి జిల్లా సంక్షేమ అధికారి మహిళా శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ జనగామ లో సమర్పించినట్లయితే జిల్లాస్థాయిలో కమిటీ ఏర్పాటు చేయుటకు అభ్యర్థుల పేరు ప్రతిపాదించడానికి జిల్లా కలెక్టర్ ద్వారా తదుపరి చర్యకొరకు తెలియచేయడమైనది తెలిపారు. ఆసక్తిగల వారు ప్రతిపాదనలను ఈనెల 18 సాయంత్రం 5గంటల లోపు కార్యాలయంలో సమర్పించగలరని తెలిపారు. ఇతర వివరాలకు జిల్లా సంక్షేమ అధికారి మహిళా దివ్యాంగుల వయోవృద్దుల సంక్షేమ కార్యాలయం పనివేళలో సంప్రదించాలని తెలియచేశారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

**రఘునాథపల్లి, సెప్టెంబరు 10 (ప్రభాతవార్త) :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలంలోని వెల్దిగ్రామంలో స్థానిక గ్రామ పంచాయతీ వద్ద మాజీ సర్పంచ్ కొయ్యడ మల్లేశ్



ఆధ్వర్య ంలో ఖిలాషాపురం స్థానిక బస్టాండ్ వద్ద రజకసంఘం ఆధ్వర్యంలో గ్రామస్తులతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఐలమ్మ తెలంగాణ రైతాంగపట్ల చేసిన పోరాట స్ఫూర్తిని ప్రతీ మహిళ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఖిలాషాపురం మాజీ సర్పంచ్ ముప్పిడి శ్రీధర్, రజకసంఘం నాయకులు మేడిపల్లి వెంకన్న, బండారి సంపత్, ఆలేటి మహేందర్, మేడిపల్లి చంద్రమోహన్, రాపాక నాగరాజు, ఆలేటి రాములు, యామంకి ఆంజనేయులు, బాల్నేరాజయ్య, శాగ ధనుంజయ్, శాగ భాస్కర్, ఎల్లేశ్, బూరుగు వెంకటస్వామి, శివరాత్రి ఉప్పలయ్య, శివరాత్రి వెంకటమల్లయ్య, యాదగిరి, బండమీది నాగేష్, కావేరి రామ్మోహన్, మీసాల రాజు పాల్గొన్నారు.

## తహసీల్దార్‌ను కలిసిన ఎన్‌హెచ్‌ఆర్‌సి బృందం

నల్లబెల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఇటీవల నల్లబెల్లి మండల తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన ముప్పు కృష్ణను జాతీయ మానవ హక్కుల కమీషన్ మండల కమిటీ మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా తహసీల్దార్‌కు శాలువా కప్పి సన్మానించడంతో పాటు నిరుపేదలు, అనగారిన వర్గాలు పలు సమస్యలపై కార్యాలయానికి వస్తే వారికి అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందించాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు ఆవునూరి కిషోర్, ప్రధాన కార్యదర్శి గుమ్మడి వేణు తహసీల్దార్‌ను కోరారు.






నర్సంపేట, నల్లబెల్లి, చెన్నారావుపేట,
దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో చాకలి ఐలమ్మ చూపిన తెగువ మహిళలందరికి ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర యాకూబ్ రెడ్డి, డాక్టర్ గోపాల్, పాలాయి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

**బిఆర్ఎస్ ఆధ్వర్యంలో.....**




విప్లవ పోరు తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు నాగేల్లి వెంకట్ నారాయణ గౌడ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సమాజానికి వారు అందించిన సామాజిక ఉద్యమ స్ఫూర్తిని స్మరించుకొని భూమి కోసం, వెట్టి చాకరి విముక్తి కోసం పని చేసే నేటి తరానికి భవిష్యత్ తరాలకు నిత్య స్ఫూర్తిదాయకంగా నిలిచిన విప్లవ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ అని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ పోరాట కాలంలో ఆ యోధురాలు ప్రదర్శించిన ధైర్య సాహసాలు, చైతన్యం నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. కేసీఆర్ ప్రభుత్వం చాకలి ఐలమ్మ త్యాగాలను గుర్తుగా వారి జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి అమలు చేసిందన్నారు. భావితరాలకు ఆ మహనీయురాలి చరిత్ర తెలువాలని పాఠ్యాంశంగా పెట్టి గౌరవించిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినికిషన్, బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ నల్ల మనోహర్ రెడ్డి, డివిజన్ నాయకులు డా. విద్యాసాగర్ రెడ్డి, ఎన్ఆర్ఐ సెల్ నాయకులు శానబోయిన రాజకుమార్, బిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు గోనె యువరాజు, జాగృతి జిల్లా అధ్యక్షులు తడిగొప్పుల మల్లేశ్, కౌన్సిలర్లు ఎండి పాషా, రామసాయం శ్రీదేవి సుధాకర్ రెడ్డి, నాయకులు బండి రమేష్, మండల శ్రీనివాస్, వాసం కరుణ తదితరులు పాల్గొన్నారు.

**-బీసీ సంఘం ఆధ్వర్యంలో....**

చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా బిసి నేత వరంగల్ జిల్లా ఇంచార్జ్ నర్సంపేట డివిజన్ అధ్యక్షులు సోల్తీ సారయ్య గౌడ్ ఐలమ్మ విగ్రహానికి పూలమాల వేసి ఐలమ్మ ఉద్యమస్ఫూర్తిని కొనసాగింపుగా స్థానిక సంస్థల్లో 42% రిజర్వేషన్లు ఇచ్చిన తరువాతనే ఎన్నికల్లోకి వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో



జిల్లా జాతీయ బిసి వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నీలారపు నరేంద్ర, మోకుదెబ్బ వరంగల్ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకన్న గౌడ్, రాష్ట్ర నాయకులు మద్దెల సాంబయ్య గౌడ్, మండల శ్రీనివాస్ తదితరులు



పాల్గొన్నారు.

**సిపిఎం ఆధ్వర్యంలో...**

భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకరి విముక్తి కోసం అహర్నిశలు పోరాడిని తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా సిపిఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఆమె విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఈసంపెల్లి బాబు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట విల్లంబై, అలుపెరగని ఆయుధమై, కదిలిన ధీరవనిత ఐలమ్మ అని అన్నారు. దోరగాడి గుండెలపై సింహ స్వప్నమై గర్జించిన విప్లవ మూర్తి మహిళా చైతన్య స్ఫూర్తి అన్నారు. నిరంతరం మార్పు కోసం పని చేసి తెలంగాణ ప్రజలకు ఆదర్శమైన వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు గడ్డంమీది బాలకృష్ణ, కందికొండ రాజు, నాయకులు తెలకలపల్లి లక్ష్మినారాయణ, నిమ్మలబోయిన రమేష్, విజయ, స్వప్న, అనిల్, జగన్నాథం కార్తీక్, నాగమణి, లక్ష్మి, ఇంద్ర, నరేష్, వెంకన్న, రాజేష్, మహేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

**చెన్నారావుపేటలో...**

భూమికోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకోవాలని ఎంసిపిఐయు మండల కార్యదర్శి జన్ను రమేష్ అన్నారు. ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం మండల కేంద్రంలోని జాగృతి విద్యానికేతన్ స్కూల్లో ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం రమేష్ మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో నిజాం నిరంకుశ తత్వానికి పటేల్ పట్వారి పాలనలో ప్రజలను అనేక ఇబ్బందులు పడుతున్న వెనుకడుగు వేయకుండా ముందుండి ప్రజలను చైతన్యవంతం చేసి ఉద్యమించారన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం దేవి, టీచర్స్ శిరీష, గీత, కవిత, రాధిక, సృజన, విద్యార్థులు పాల్గొన్నారు.

**నల్లబెల్లిలో....**

తెలంగాణ సాయుద పోరాట యోదురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమం మండల కేంద్రంలోని రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆ సంఘం మండల అధ్యక్షుడు



ధర్మారం సాంబయ్య అద్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు చింతకింది కుమారస్వామి మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అనగారిన వర్గాలకు అండగా నిలిచి పోరాడిన యోదురాలు చాకలి ఐలమ్మ అని ఆయన గుర్తు చేశారు. తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన నిప్పుకనిక చాకలి ఐలమ్మ అని ఆమె ఆశయ సాధన



కోసం నేటి యువత ముందుకు రావాలని, ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు మండల ప్రధాన కార్యదర్శి దామ సాంబయ్య, గ్రామాభివృద్ధి కమిటీ అధ్యక్షుడు నాగెల్లి శ్రీనివాస్, వివిధ పార్టీల నాయకులు గోనెల నరహరి, మేడిపల్లి రాజు, బూస సదయ్య, రజక సంఘం మండల నాయకులు, స్థానిక మాజీ ఎంపిటిసి వైనాల వీరస్వామి, గుమ్మడి వేణు, ఆవునూరి కిషోర్, కొత్తపల్లి అఖిల్, వైనాల జంపయ్య, మదు, జక్కయ్య, వీరయ్య, నవీన్, రమేష్, శరత్, కస్తూర్భా గాంధీ పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆ మహానుభావురాలి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళ్లర్పించారు.

**దుగ్గొండిలో....**

చాకలి ఐలమ్మ ఆశయాలను ఆదర్శంగా తీసుకోవాలని పాఠశాల ప్రధానోపాద్యాయులు కాళీదాస్ అన్నారు. మండలంలోని మహ్మదపురం హైస్కూల్లో మంగళవారం చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి ఘనంగా



నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. తెలంగాణ వీరనారిమణి చాకలి ఐలమ్మ పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేశారన్నారు. కాగా మన్నెం బాబు బోర్డుపైన చాకలి ఐలమ్మ చిత్రపటాన్ని గీసి పలువురిని అకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరేందర్, ఊర్మిల, రమేష్, ఇంద్రసేనరెడ్డి, రాందాస్ పాల్గొన్నారు. కాగా ముద్దునూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రమేష్, కుమారస్వామి, చేరాలు, శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి బొల్లపెల్లి రాము, మాజీ సర్పంచ్ మాచర్ల దేవేందర్ గౌడ్, దుడ్డె కుమారస్వామి, బొల్లంపెల్లి చేరాలు, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు. కాగా మండలంలోని నాచినపల్లి గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన బాధ్యులు కొత్తపెల్లి శివ, రాము, సుధాకర్, రాజేందర్, తిరుపతి, రంగారెడ్డి, రమణరెడ్డి, అశోక్, వెంకటేశ్వర్లు, రాజు, రాము, తదితరులు పాల్గొన్నారు.

**నెక్కొండలో....**

తెలంగాణ సాయుధ పోరాటంలో రజాకార్ల దొర పెత్తందారి వ్యవస్థకు చర్మగీతం పాడేందుకు ఆనాడువిసునూరి గడి బద్దలు కొట్టేందుకు కమ్యూనిస్టు పార్టీ నాయకుల అండదండలతో కదం తొక్కిన వీరనారి నేటి యువతరానికి స్ఫూర్తిదాయకమని చిట్యాల ఐలమ్మ అని ఏఐటియుసి వరంగల్ జిల్లా అధ్యక్షులు కందిక చెన్నకేశవులు అన్నారు. నెక్కొండ మండల కేంద్రంలో అంబేద్కర్ భవన్లో వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సభను ఉద్దేశించి మాట్లాడుతూ గడిల పాలనను అంతముందించేందుకు ఆనాడు రజాకార్లను దోరపెత్తందారి పటేల్ వ్యవస్థను కూల్చివేసేందుకు కమ్యూనిస్టు పార్టీ నాయకుల అండదండలతో గడగడలాడించిన ఘన చరిత్ర చాకలి ఐలమ్మకు ఉందని ఆమె నేటి తరం యువతి యువకులకు ఉద్యమ స్ఫూర్తి అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాలర్పించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మనుబోతుల ఉప్పలయ్య, కన్నా శంకర్, సింగం వెంకటలక్ష్మి, బండారి రాజమ్మ, సాంబయ్య, పిట్టల బుచ్చమ్మ, భక్కి నరసయ్య, రాజేష్, ప్రవీణ్, శ్రీలక్ష్మి, దూలం రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆజంనగర్‌లో చాకలి ఐలమ్మ వర్ధంతి

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త



భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి అమరత్వం పొందిన చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లు అందజేస్తున్నట్లు భూపాలపల్లి మండలం ఆజంనగర్ రజక సంఘం అధ్యక్షులు జంగపల్లి శశికుమార్ వెల్లడించారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పలువురు కులపెద్దలు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, తరుణ్, తిరుపతి, రాజమ్మ, ఉప సర్పంచ్ సోమిశెట్టి మహేష్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు కడకల రాజు, కార్యదర్శి శశిధర్‌కుమార్, కిరణ్, చేరాలు, మల్లారెడ్డి, పుల్లయ్య, శివ, వంగ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం ఆధ్వర్యంలో సంతకాల సేకరణ

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త



బొగ్గు బ్లాకుల సాధన కోసం సీపీఎం ఆధ్వర్యంలో భూపాలపల్లి పట్టణంలో సంతకాల సేకరణ కార్యక్రమంను చేపట్టారు. సింగరేణి పరిరక్షణ కోసం సంతకాల సేకరణలో భాగంగా పట్టణంలోని పలు కాలనీలలో మండల కార్యదర్శి వెలిశెట్టి రాజయ్య ఆధ్వర్యంలో సంతకాల సేకరణ చేపట్టారు. గతంలో బస్ యాత్ర చేపట్టిన సీపీఎం బొగ్గు బ్లాకుల సాధన కోసం తాజాగా సంతకాల సేకరణ కార్యక్రమంను నిర్వహిస్తున్నది. ఈ కార్యక్రమంలో నాయకుల ఎండి చిన్న రజాక్, గడప శేఖర్, బక్కమ్మ, గీత, సుస్మిత, నిర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య మహిళల ఆధ్వర్యంలో గణనాధునికి 108రకాల నైవేద్యాలు

భూపాలపల్లి రూరల్, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలోని శ్రీ వాసవి మాత కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ప్రతిష్టింపజేసిన గణనాథుడికి పట్టణ ఆర్యవైశ్య మహిళలు 108రకాల నైవేద్యాలు సమర్పించారు. ప్రతిరోజు లలితా సహస్ర పారాయణన, ఉదయం సాయంకాలం పూజలు, భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నట్లు పట్టణంలోని ప్రజలంతా శ్రీ వాసవి మాత దేవాలయంకు వచ్చి పూజలు నిర్వహించుకోవచ్చని తెలిపారు. ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాయని గణేష్ ఉత్సవ కమిటీ తెలిపారు. పట్టణంలోని ఆర్యవైశ్య మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## అదృశ్యమైన వ్యక్తి శవమై కనిపించాడు

చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



మండలంలోని గోపాలపురం గ్రామానికి చెందిన ఎర్రబోయిన సతీష్(35)అనే వ్యక్తి గత రెండు రోజులుగా కనిపించకుండా పోయాడు. కుటుంబ సభ్యులు అతని ఆచూకీ కోసం ఆరా తీసినప్పటికీ సతీష్ ఆచూకీ లభ్యం కాలేదు. సతీష్ మంగళవారం గుమ్మడిపల్లి చెరువు సమీపంలో, శ్యామ్‌నగర్ గ్రామం వద్ద శవమై కనిపించినట్లు గ్రామస్థులు తెలిపారు. కాగా అతని మృతికి గల కారణాలు తెలియరాలేదు.

## ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులుగా దుగ్యాల స్వామి

రేగొండ, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులుగా మండలంలోని బాగిర్థిపేట గ్రామానికి చెందిన దుగ్యాల స్వామి ఎన్నికైనట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షులు కూతాడి కుమార్, రాష్ట్ర కోశాధికారి బదనాపురం రఘు ప్రకటనలో పేర్కొన్నారు. మంగళవారం జయశంకర్ భూపాలపల్లి జిల్లాకేంద్రంలో తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులుగా దుగ్యాల స్వామి, ప్రధాన కార్యదర్శిగా కుమసారం రాజు, గౌరవ అధ్యక్షులుగా కేతిరి సారయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా జగన్నాథం సతీష్ తెలిపారు. ఈసందర్భంగా అధ్యక్షుడు స్వామి మాట్లాడుతూ..భూపాలపల్లి జిల్లాలో ఎరుకల కులస్థుల పట్ల వారి సమస్యల మీద నిరంతరం కష్టపడుతున్న కష్టాన్ని గుర్తించి తెలంగాణ ప్రదేశ్ ఎరుకుల సంఘం యొక్క కమిటీలోకి ఆహ్వానించినందుకు తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర కమిటీ నాయకత్వానికి కట్టుబడి జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో బాధ్యయగా ఎరుకల జాతికి అండగా పనిచేస్తామన్నారు. తెలంగాణ ప్రదేశ్ ఎరుకల సంఘం రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పిఆర్‌టీయు.టిఎస్ చిట్యాల మండల నూతన కార్యవర్గం ఎన్నిక

చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త




జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలం పిఆర్‌టియు.టిఎస్ యూనియన్ సర్వసభ్య సమావేశం చిట్యాల మోడల్ స్కూల్‌లో మంగళవారం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు రేగూరి సుభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్‌లు హాజరై మాట్లాడుతూ..ఉపాధ్యాయ సంక్షేమమే పిఆర్టీయు ధ్యేయమని అన్నారు. రాష్ట్రంలో ఎన్నో అపరిష్కృత సమస్యల సాధన పిఆర్‌టియు.టిఎస్ ద్వారా మాత్రమే సాధ్యమయ్యాయని గుర్తు చేశారు. అనంతరం పిఆర్‌టీయు మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బండి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సూధం సాంభమూర్తి, మండల అసోసియేట్ అధ్యక్షుడిగా సదానందం, మహిళా ఉపాధ్యక్షులుగా పల్లవి, మహిళా కార్యదర్శిగా మోరిశెట్టి సుజాత, కార్యదర్శిగా రాజేంద్రప్రసాద్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యక్రమంలో గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ, ఊర్మిళా రెడ్డి, వాసంతి, పింగిలి విజయపాల్ రెడ్డి, రాష్ట్ర, జిల్లా బాధ్యులు రామనారాయణ, లింగయ్య ఇతర మండల బాధ్యులు ఎండి హకీం, పోలు నాగరాజు, గుండా రమేష్, పంచిక భగవాన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎన్నికల అధికారులుగా దుస్స సుధాకర్ మధూకర్ రెడ్డి, కొండపర్తి హరి ప్రసాద్ వ్యవహరించారు.

## విద్యార్థులు మానసిక ధైర్యంతో ముందుకు సాగాలి

చిట్యాల, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



విద్యార్థులు మానసిక ఒత్తిడికి లోనై ఆత్మ హత్యలకు పాల్పడ కూడదని, ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలని మెడికల్ ఆఫీసర్ మౌనిక, హెచ్ఇఓ సంజీవ రెడ్డి, ప్రిన్సిపాల్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలో ప్రపంచ ఆత్మహత్య నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..విద్యార్థుల జీవితాలు ఎంతో విలువైనవని, ఆత్మహత్యల వల్ల సమస్యలు పరిష్కారం కావని పేర్కొన్నారు. మానసిక ఒత్తిడికి లోనూ ఆత్మహత్యలకు పాల్పడకూడదని పేర్కొన్నారు. విద్యార్థులు ఏదైనా సమస్యలు ఉత్పన్నం అయితే 24416టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ యుగేంధర్, కళశాల లెక్చరర్‌లు, ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

## పీసీసీ అధ్యక్షులను కలసిన అధికార ప్రతినిధి

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా నూతనంగా నియామకం అయిన మహేష్‌కుమార్‌గౌడ్‌ను హైదరాబాద్‌లో పీసీసీ అధికార ప్రతినిధి గాజర్ల అశోక్ మంగళవారం మర్యాద పూర్వకంగా కలసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ కో ఆర్డినేటర్ మార్క విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లు

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త



భూమి, భుక్తి, విముక్తి కోసం పోరాడి అమరత్వం పొందిన చాకలి ఐలమ్మకు విప్లవ జోహార్లు అందజేస్తున్నట్లు తెలంగాణ గోదావరిలోయ కార్మిక సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ చంద్రగిరి శంకర్ వెల్లడించారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలో నిర్వహించిన కార్యక్రమంలో నివాళులు అర్పించారు. అనంతరం శంకర్ మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో జన్మించి పోలీస్ పట్వార్‌లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి దొర పిలుపుకు చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారని అన్నారు. నాటి దొరలు, పటేల్, పట్వారీలు ఏకమై ప్రజల భూమిని గుంజుకొని వారి సొంత ఆస్తులుగా రాపించుకొని పండించిన పంటను సైతం అనుభవించారని, ఇందుకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు భూములను పంచటం జరిగిందన్నారు. ఐలమ్మ చనిపోయి 39 సంవత్సరాలు అవుతున్న ఆమె పోరాటాలు, ఆశయాలు ఇంకా కళ్లముందే కనబడుతున్నాయన్నారు. ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని చంద్రగిరి శంకర్ కోరారు.

## నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ

భూపాలపల్లి, సెప్టెంబర్10, ప్రభాతవార్త



నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన చాకలి ఐలమ్మ భావితరాలకు స్ఫూర్తిని నింపారని భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర సత్యనారాయణరావు అన్నారు. చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎంఎల్ఏ సత్యనారాయణరావు మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఉమ్మడి వరంగల్ జిల్లా పాలకుర్తిలో జన్మించి పోలీస్ పట్వార్‌లకు వ్యతిరేకంగా వీరోచిత పోరాటం చేసి దొర పిలుపుకు చరమగీతం పాడిన వారిలో ఐలమ్మ ముందంజలో ఉన్నారని అన్నారు. నాటి దొరలు, పటేల్, పట్వారీలు ఏకమై ప్రజల భూమిని గుంజుకొని వారి సొంత ఆస్తులుగా రాపించుకొని పండించిన పంటను సైతం అనుభవించారని, ఇందుకు వ్యతిరేకంగా పోరాడి పేదలకు భూములను పంచటం జరిగిందన్నారు. ఐలమ్మ చనిపోయి 39 సంవత్సరాలు అవుతున్న ఆమె పోరాటాలు, ఆశయాలు ఇంకా కళ్లముందే కనబడుతున్నాయన్నారు. ఆమె ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు ముంజాల రవీందర్, దాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు అంబాల శ్రీనివాస్, పిప్పాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

**-నివాళులు అర్పించిన**

**కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్**

*మహబూబాబాద్,సెప్టెంబర్10,ప్రభాతవార్త*

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు కలెక్టర్‌తో కలసి పాల్గొని మాట్లాడుతూ మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం చాకలి ఐలమ్మ చేసిన పోరాటం



స్ఫూర్తిదాయకమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రజాస్వామిక పోరాటానికి స్ఫూర్తినిచ్చిన ఐలమ్మ సేవలను, ఆమె ధైర్యసహసాలను గుర్తుచేశారు. ఆనాడు నిరంకుశ నిజం రజాకర్లను, దేశ్‌ముఖ్‌లకు వ్యతిరేకంగా పోరాడిన యెధురాలు చాకలి ఐలమ్మ అని ఆమె పోరాట స్ఫూర్తి మనందరికి ఆదర్శం అన్నారు. అనంతరం మహబూబాబాద్ మున్సిపాలిటి పరిధిలో చాకలి ఐలమ్మ విగ్రహం ఏర్పాటుకు స్థలం కేటాయించాలని, ఇంతకుముందే మంజూరైన దోబి ఘాట్ పనులు వెంటనే పూర్తి చేయాలని సంఘం నాయకులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ డేవిడ్, బిసి వెల్ఫేర్ ఆఫిసర్ నర్సింహస్వామి, గోపాల్, ఉప్పలయ్య, శ్రీనివాస్, వెంకన్న, లక్ష్మినారాయణ, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వరద బాధితులను ఆదుకోవాలి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్10,ప్రభాతవార్త*



ఇటీవల కురిసిన అకాల వర్షలకు నష్టపోయిన వారిని ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని అఖిల భారత రైతుకూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఏఐకెఎంఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గత వారం రో జుల నుండి పంటనష్టాన్ని అంచనా వేసి వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. జిల్లాలో వేలాది ఏకరాల్లో పంటనష్టం జరిగిందని రైతన్నలకు తక్షణ సహాయాన్ని ప్రకటించాలన్నారు. జిల్లాలో తక్షణమే పంటల భీమా పథకాన్ని అమలు చేయాలన్నారు. ఇంకా వర్షాలు పొంచిఉన్న నేపథ్యంలో ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో నందగిరి వెంకటేశ్వర్లు, జి.సక్రు, హాలావత్ లింగన్న, సామ పాపయ్య, యాకయ్య, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ

**-మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి**

*మరిపెడ,సెప్టెంబర్10,ప్రభాతవార్త:*



భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం ఎన్నో పోరాటాలు నిర్వహించిన చాకలి ఐలమ్మ తెలంగాణ వీరవనిత అని మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూరకుమారి అన్నారు. మంగళవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా మున్సిపల్ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటానికి నాంది పలికిన వీరవనిత ఐలమ్మ అన్నారు. బహుజనుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిందన్నారు. చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించాలనే ఉద్దేశ్యంతో రాష్ట్రం ఏర్పడ్డాక నాటి సిఎం కేసిఆర్ ప్రత్యేక చోరవ తీసుకొని చాకలి ఐలమ్మ జీవిత చరిత్రను పాఠ్యంశాలో చేర్చారన్నారు. ఆమెను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాయిని వెంకటస్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

*కురవి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:*

చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా మంగళవారం మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలో ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నారాయణ రాజేంద్రకుమార్, గ్రామపంచాయతీ ఈవో, బాలగాని శ్రీనివాస్, మోహన్‌రావు, లక్ష్మణ్‌నాయక్, కామెండ్ల వీరన్న, లక్ష్మయ్య, వీరన్న, నాగరాజు, ఆమెడ నాగయ్య, తుకారం, దైద భద్రయ్య, గణేష్, రాజు, నాగరాజు తదితరులు ఉన్నారు.

## పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక ఐలమ్మ

*గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిన నిప్పుకణిక, మహిళలకు స్ఫూర్తినిచ్చిన ధీరవనిత చిట్యాల ఐలమ్మ అని సిపిఎం జిల్లానాయకులు కందునూరి శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ సాయుధపోరాట వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆద్వర్యంలో స్థానిక మంగపతిరావుభవన్‌లో ఆమే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు తమభూమిని కాపాడుకుంటు రజాకార్ల, భూస్వాముల ఆగడాలను ధైర్యంగా ప్రతిఘటించి పోరాడిన వీరవనితన్నారు. భూమి,భుక్తికోసం నమ్మిన సిద్దాంతాలను, ఆశయాల సాధనకోసం ఎన్నికష్టాలు వచ్చిన చలించకుండా పోరాడిన పోరాటస్ఫూర్తిని నేటియువతరం పుణికిపుచ్చుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు కందునూరి కవిత, భాగం లోకేశ్వరావు, ప్రవీణ్,భిక్షం, కోటయ్య, రాంబాబు, సాయి, తదితరులున్నారు.

## యుద్దప్రాతిపదికన పూర్తిస్థాయిలో విద్యుత్‌ను అందించాలి

*గార్ల, సెప్టెంబర్10 ప్రభాతవార్త:*

విద్యుత్ మరమ్మత్తు పనులను యుద్దప్రాతిపదికన పూర్తిచేసి రైతులకు వ్యవసాయానికి పూర్తిస్థాయిలో విద్యుత్‌ను అందించాలని విద్యుత్ ఎస్ఈ నరేష్ ఆదేశించారు. ఇటివల కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండల పరిధి కొన్ని గ్రామాలలో కరెంట్ స్తంబాలు విరిగిపోయి విద్యుత్‌కు అంతరాయం ఏర్పడటంతో విద్యుత్ ఏఈ మహేంద్రబాబు ఆద్వర్యంలో విద్యుత్ సిబ్బందితో చేపిస్తున్న విద్యుత్ పునరుద్దరణ మరమ్మతు పనులను మంగళవారం సందర్శించి పరిశీలించారు. కురిసిన వర్షాలకు మండల పరిధిలో సుమారు 100 విద్యుత్ స్తంబాలు విరగడం జరిగిందని, పునరుద్దరణ పనులు పూర్తి చేయడం జరిగిందని, మున్నేరు పరిసర ప్రాంతాలలో పరిస్థితులు అనుకూలించకపోవడంతో వ్యవసాయ విద్యుత్‌కు అంతరాయం కలిగిందని ఏఈ మహేంద్రబాబు ఎస్ఈ నరేష్‌కు వివరించారు. రైతులకు వ్యవసాయ పనులు ముమ్మరంగా నడుస్తున్నాయి కావున విద్యుత్ మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేసి అంతరాయం లేకుండా చూడాలన్నారు. ఈకార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది, తదితరులున్నారు.



మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## ఐఎన్‌టియుసి మండల అధ్యక్షునిగా వెంకన్న

*మహబూబాబాద్,సెప్టెంబర్10,ప్రభాతవార్త*



ఇండియన్ నేషనల్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మహబూబాబాద్ మండల అధ్యక్షునిగా మండలంలోని జంగిలిగొండ గ్రామానికి చెందిన కొమ్మరాజుల వెంకన్న నియామకం అయ్యారు. ఈ మేరకు మంగళవారం ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు రాంశెట్టి వీరేందర్ నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వెంకన్న మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన జిల్లా డిసిసి అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి, ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళినాయక్ లతో పాటు పార్టీ ముఖ్య నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వారి వెంట పట్టణ పార్టీ అధ్యక్షుడు ఘనపురం అంజయ్య, పార్టీ నాయకులు ఉన్నారు.

## రజాకర్లను మట్టికరిపించిన వీరనారి ఐలమ్మ

**-ఆమె త్యాగాలు మరువలేనివి**

**-టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్**

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్,సెప్టెంబర్10,ప్రభాతవార్త*



ఆనాటి నిజాం కాలంలో రజకార్లు ప్రజలను చిత్రహింసలకు గురిచేస్తున్న క్రమంలో వారికి ఎదురు నిలబడి మట్టికరిపించిన వీరనారి చాకలి ఐలమ్మ అని టిఎన్‌జివోస్ జిల్లా అధ్యక్షుడు వడ్డెబోయిన శ్రీనివాస్ కొనియాడారు. మంగళవారం ఆమె వర్ధంతి సందర్భంగా కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువ ప్రపంచానికి చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అన్నారు. ఆనాడే ప్రజల పక్షాన నిలబడి న్యాయస్థానంలో చట్టపరమైన పోరాటం చేసి సంబండ వర్గాలకు ఆత్మగౌరవాన్ని నిలబెట్టిందన్నారు. బహుజన వర్గాల స్ఫూర్తిదాత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమె త్యాగాలను, పోరాట స్ఫూర్తిని గుర్తుచేశారు. ఆమె త్యాగాలు మరువలేనివని మహిళా చైతన్యానికి ప్రతీకగా నిలిచిందన్నారు. నేటి తరానికి ఆమె చేసిన పోరాటాలు, ప్రదర్శించిన ధైర్య సహాసాలు స్ఫూర్తిదాయకం అన్నారు. ఆయన వెంట జిల్లా బిసి వెల్ఫేర్ ఆఫిసర్ నర్సింహరావు, మైనార్టీ వెల్ఫేర్ ఆఫిసర్ శ్రీనివాసరావు, టిఎన్‌జివోస్ కోశాధికారి మైస రోహిత్‌కుమార్, ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాట వారోత్సవాలను విజయవంతం చేయాలి

*కురవి,సెప్టెంబర్10,ప్రభాతవార్త:*




ఈ నెల 11 నుండి 17వరకు నిర్వహించే తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిజాం రాక్షస పాలన పై సాగిన పోరాటంతో బిజెపికి ఎటువంటి సంబందం లేకున్నా చరిత్రను వక్రీకరిస్తూ మాసిపూసి మారేడుకాయ చేస్తుందన్నారు. అనంతరం తెలంగాణ సాయుధ పోరాట యెధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు అర్పించారు. ఈ సమావేశంలో కరణం రాజన్న, బుర్ర సమ్మయ్య, కన్నె వెంకన్న, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## షోకాజు నోటీసులుండవ్...
# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే సస్పెండే : ఎమ్మెల్యే డా.మురళీనాయక్

**రుణమాఫీ,వరదలు, పంటనష్టంపై ఎమ్మెల్యే సమీక్ష**



నెల్లికుదురు,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఇటీవల మండలంలో కురిసిన వర్షాలకు గండ్లుపడ్డ చెరువులు,తెగిన రోడ్లు,నీట మునిగిన పంటలు,రైతులకు ప్రభుత్వం అందజేస్తున్న రుణమాఫీ,విద్యుత్ సౌకర్యం వంటి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో స్థానిక ఎమ్మెల్యే డా.మురళీనాయక్ సమీక్షా సమావేశం నిర్వహించారు.బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో బ్యాంక్, విద్యుత్, వైద్యం, నీటిపారుదల,వ్యవసాయం,ఆర్అండ్బి,పిఆర్,ఎ ంపిడిఒ,ఎంపిఒ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే మొదటగా రైతులకు ప్రభుత్వం రూ.2లక్షల వరకు మాఫీ చేసినప్పటికి ఎందుకు ఇంకా రుణమాఫీ కాకుండా రైతులు ఉంటున్నారని,ప్రభుత్వం రుణమాఫీ చేసి రైతుల అభివృద్ధికి పాటుపడ్డప్పటికీ మాకు రుణమాఫీ కాలేదు,మాకు మాఫీ కాలేదనే వదంతులు ఎందుకు వస్తున్నాయని కారణాలు తెలుపండని బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస్,ఏఓ యాస్మిన్ను ప్రశ్నించగా రైతులు కొంతమంది ఆధార్లింక్ లింక్ లేకపోవడం,రెన్యువల్ చేసుకోకపోవడంతోపాటు పలు చిన్నచిన్న సాంకేతిక కారణాల వలన మంజూరి జాబితాలో ఉన్నప్పటికి రుణమాఫీ కాలేదని,ఈ టెక్నికల్ సమస్యలను పరిష్కరిస్తున్నామని, పూర్తిస్థాయిలో చేయడానికి కృషి చేస్తున్నామని,దీనితో రుణమాఫీ జాబితాలో ఉన్న అందరికి కానుందని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ..బ్యాంక్లో ఫీల్డు ఆఫీసర్లను ఒకరిద్దరిని పెంచుకుని రైతులకు త్వరగా ఏలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తిచేయాలని హుకుం జారీ చేసి ఎస్బిఐ ఆర్ఎంతో మాట్లాడారు.అనంతరం వ్యవసాయ శాఖ అధికారి యాస్మిన్ను మండలంలో రైతుల పంటలు ఎంతమేరకు నష్టవాటిల్లిందని,మీరు క్షేత్రస్థాయిలో గుర్తించిన పంటనష్ట వివరాలను తెలుపండని ప్రశ్నించడంతో తాము రైతులకు సుమారు 1వేయి ఎకరాల్లో వరి,30 ఎకరాల్లో మొక్కజొన్న,10 ఎకరాల్లో మిరుప పంట నష్ట వాటిల్లినట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...మీకు వ్యవసాయ శాఖ నుండి ఉన్న నిబంధనల మేరకు క్షేత్రస్థాయిలో తిరిగి న్యాయంగా పంట నష్టపోయిన రైతులకు నష్టం కాకుండా ప్రతి రైతు పంటను నమోదు చేయండని,ఇంట్లో కూర్చొని రాసుకుంటే తరువాత మీరే బాద్యత వహించాల్సి వస్తుందని హెచ్చరించారు.విద్యుత్పై సమిక్షిస్తూ నిరంతరం విద్యుత్ ఉండేలా చూసుకోండని,2వందల యూనిట్ల వరకు ప్రభుత్వం గృహలక్ష్మి విద్యుత్ ఇస్తున్నందున ప్రస్తుతం ప్రత్యేక స్కీంలో ఇండ్ల మీటర్ల కేవలం 9వందల పైచిలుకు రూపాయలకే మీటర్లను అందిస్తున్నందున ప్రతి ఒక్కరు విద్యుత్ మీటర్లు బిగించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని,మీటర్లు తీసుకున్నంత మాత్రనా వారికి బిల్లు రాదని 2వందల యూనిట్లు ఫ్రీగానే వస్తుందని,కానీ ఎంతమేరకు మండలంలో విద్యుత్ వినియోగం అవుతుందో తెలుసుకోవాలంటే అందరికి మీటర్లు తప్పనిసరిగ్గా ఉండాలని,విద్యుత్శాఖ తరుపున అవగాహణ కల్పించి ఈ ప్రక్రియ పూర్తి చేయండని సూచించారు.వైద్యం పరంగా ప్రతి గ్రామంలో వైద్య శిభిరాలు నిర్వహిస్తు వ్యాధుల బారినపడకుండా చూడాల్సిన బాధ్యత డాక్టర్ మీపై ఉందని నిర్లక్ష్యం చేయొద్దని సూచించారు. అనంతరం తెగిన చెరువులు,తెగిన రోడ్లు తదితరుల అంశాల గురించి అధికారులను అడిగి తెలుసుకుంటూ యుద్దప్రతిపాదికన మరమత్తులు చేపట్టండని ఆదేశించారు.ఏది ఏమైన వరదల నుండి మాములు స్ధితికి ప్రజలు చేరుకునేంత వరకు అధికారులు అప్రమత్తంగా ఉండాలని,రైతుల గురించి మాట్లాడుతూ... రైతులకు రూ.2లక్షల ప్రక్రియ త్వరలో పూర్తికాగానే, అనంతరం రూ.2లక్షలపై ఉన్న రుణాల రైతులకు ప్రభుత్వం మాఫీ చేయడానికి సిద్ధంగా ఉందని రైతులు ఏలాంటి ఆపోహలు నమ్మొద్దని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో వివిద శాఖల అధికారుల తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

నెల్లికుదురు,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

సాయుధ రైతంగా పోరాట వీరనారి చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో రజకసంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించినట్లు మండల రజకసంఘం అధ్యక్షులు వరిపెల్లి ఉప్పలయ్య,నెల్లికుదురు పట్టణ రజరసంఘం అధ్యక్షులు రత్నపురం యాకయ్య తెలిపారు.అనంతరం చాకలిఐలమ్మ వారు మాట్లాడుతూ..తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం,బుక్కికోసం,తెలంగాణ విముక్తి కోసం ఆమే ప్రదర్శించిన ధైర్యసహసాలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో వరిపెల్లి వెంకటేష్,కందగట్ల వెంకటేష్, ఈశ్వర్,రత్నపురం వీరభద్రం, ఉప్పలయ్య, భీం,సాయి వర్ధన్,ఆకుల సర్వయ్య, మౌనేందర్,అజ్జు,రసుల్,సైదులు తదితరులు పాల్గొన్నారు.



నర్సింహులపేట : మండల కేంద్రంలో చాకలి ఐలమ్మ 39వ వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా సహాయకార్యదర్శి యాకుబ్ ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళర్పించారు.ఈ కార్యక్రమంలో సురేష్,ముత్తయ్య,రమేష్,పూలమ్మ,యాదగిరి,శ్రీను తదితరులున్నారు.

చిన్నగూడూరు : తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంలోని వై వి సభవేధిక వద్ద తెలంగాణ చాకలి ఎస్సి సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సి సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పసునాది విజయ్ మాట్లాడుతూ నేటి తరానికి ఆమె స్ఫూర్తిదాయకం అన్నారు. నిజాం కాలంలో రజాకార్లకు ఎదురొడ్డి నిలబడిన యోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల దేవేందర్, మాచర్ల నవీన్, చిత్తారి సోమన్న, వెంకన్న, సోమయ్య, రామచంద్రు, బిక్షం, లాలయ్య, వెంకన్న, శ్రీను, శివ, నర్సమ్మ, సాయమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మానవ సేవయే మాధవ సేవ : మాజీ ఎమ్మెల్యే

నెల్లికుదురు,సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఇటీవల కురిసిన వర్షాలకు వరద తాకిడికి గుర్తై సర్వం కోల్పోయి,ప్రాణాల నుండి బైయటపడ్డ వరద బాదితులకు సహాయం చేయడం మానవ సేవయే మాదవసేవ అని మానుకోట మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన వరద బాదిత కుటుంబాలు 150మంది కుటుంబాలకు మహబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్నాయక్,మాజీ ఎంపిపి ఎర్రబెల్లి మాదవినవీన్రావు,మండల పార్టీ అధ్యక్షులు వరుపాటి వెంకటరెడ్డితోపాటు పలువురు మాజీ ప్రజాప్రతినిదులు,పార్టీ శ్రేణులతో కలిసి మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్రావు అందచేసిన నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు.అనంతరం పలువురు వరదబాదితులతో ముచ్చడిస్తూ వారి బాగోగులు,గ్రామంలో వారికి అందుతున్న సహాయక చర్యల గురించి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఆకుల జగ్గయ్య,బిక్కునాయక్,బత్తిని అనీల్,విజయ్ యాదవ్,బీముడు,పులి రామచంద్రు,ఎర్ల మహేష్, ఆదిరెడ్డి,కత్తుల ఎలేందర్, మాన్సింగ్,చారీ,సురేష్ నాయక్లతోపాటు పలువురు పాల్గొన్నారు.






## బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం : ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

**రూ.5 లక్షల చెక్కు అందజేత.**

తొర్రూరు,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త

వరద బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు.మండలంలోని వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల చిన్న నరసయ్య ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా ప్రమాదవశాత్తు వరదలో పడి మృతి చెందారు.దీంతో రాష్ట్ర ప్రభుత్వం బాధిత కుటుంబానికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని ప్రకటించడంతో మంగళవారం ఆ చెక్కును నరసయ్య కటుంబ సభ్యులకు ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు నష్టపోయిన బాధితులను కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్నారు.వరదల కారణంగా మృతి చెందిన ప్రతి ఒక్కరికి రూ.5 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించిందన్నారు.వర్షాల కారణంగా ఇండ్లు కూలిపోయిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందన్నారు.పంట నష్టంతో పాటు చనిపోయిన పశువులకు నష్టపరిహారం అందిస్తామన్నారు.నష్టపోయిన కుటుంబాలను కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందన్నారు.నష్టపోయిన రైతులు అధైర్య పడద్దని,ప్రతి ఒక్కరికి నష్టపరిహారం అందిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్,తొర్రూరు మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,తొర్రూరు మాజీ సర్పంచ్ పెదగాని సోమయ్య,కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షులు చిత్తలూరి శ్రీనివాస్ గౌడ్,మేరుగు మల్లేశం గౌడ్,కాంగ్రెస్ గ్రామ గ్రామ అధ్యక్షుడు మొగుళ్ల లింగన్న గౌడ్,నాయకులు తొలుపునూరి వెంకన్న,గండి మల్లయ్య,తునికి వెంకన్న,బానోతు హుస్సేన్,బోలగాని రమేష్,మద్దెల చిన్న సురేష్,గుండాల వెంకన్న,నాగార్జున,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు పరామర్శ

తొర్రూరు,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త



వివిధ కారణాలతో మృతి చెందిన బాధిత కుటుంబాలను,మాజీ జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్ పరామర్శించి పార్థివ దేహం పై పూలమాలవేసి నివాళులర్పించారు.మంగళవారం మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి తాత,స్వాతంత్ర సమర యోధుడు ముద్దం చిన్న కృష్ణా రెడ్డి గుండె జబ్బు కారణంతో చనిపోయిన తొర్రూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంచు సంతోష్ తల్లి సుంచు సోమక్క చిన్న వయసులో బ్రెయిన్ స్ట్రోక్తో హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్లో చికిత్స పొందుతూ చనిపోయిన గోపాలగిరి కుటుంబాలను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో కడెం యాకయ్య,ఉప్పలయ్య,అంకుష్,కొండం వెంకన్న,ధర్మారపు యాకన్న,ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి

చిన్నగూడూరు,సెప్టెంబర్10,ప్రభాతవార్త

తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి వేడుకలను మంగళవారం మండలకేంద్రంలోని వై వి సభవేధిక వద్ద తెలంగాణ చాకలి ఎస్సి సాధన సమితి ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి నివాళులు అర్పించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సి సాధన సమితి జిల్లా అధ్యక్షుడు పసునాది విజయ్ మాట్లాడుతూ నేటి తరానికి ఆమె స్ఫూర్తిదాయకం అన్నారు. నిజాం కాలంలో రజాకార్లకు ఎదురొడ్డి నిలబడిన యోధురాలు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాచర్ల దేవేందర్, మాచర్ల నవీన్, చిత్తారి సోమన్న, వెంకన్న, సోమయ్య, రామచంద్రు, బిక్షం, లాలయ్య, వెంకన్న, శ్రీను, శివ, నర్సమ్మ, సాయమ్మ, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# మందలించేవారు లేరన్న ధీమాతో పని చేస్తున్నారా



### రివ్యూ మీటింగ్‌లో అధికారులపై ఎమ్మెల్యే అసహనం
### విద్యుత్ అధికారుల పనితీరు వెరీ బ్యాడ్ అంటూ పెదవి విరుపు

గూడూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)

మందలించేవారెవరులేరన్న ధీమాతో బద్ధకంగా విధులు నిర్వహిస్తున్నారా అంటూ మహబూబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ అధికారులపై అసహనం వ్యక్తం చేసారు. భారీ వర్షాల నేపథ్యంలో నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాల్లో అధికారులతో నిర్వహిస్తున్న సమీక్షలో భాగంగా మంగళవారం గూడూరు మండల అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈమేరకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రివ్యూలో ఎమ్మెల్యే కాసింత అసంతృప్తి వ్యక్తం చేసారు. విద్యుత్‌శాఖ సమీక్ష సందర్భంగా ఒకింత ఆగ్రహానికి గురైన ఎమ్మెల్యే వెరీ బ్యాడ్ అంటూ పెదవి విరిచారు. అధికారులు క్షేత్ర స్థాయిలో సరైన రీతిలో తమ సేవలందించకుంటే ప్రభుత్వానికి చెడు పేరు వచ్చే అవకాశముందన్నారు. ఎంపిడిఓ వీరస్వామి అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో శాఖల వారీగా ఎమ్మెల్యే సమీక్షించారు. ప్రధానంగా ఇటీవల కురిసిన భారీ వర్షాల నేపథ్యంలో మండలంలో చోటు చేసుకున్న పరిస్థితుల గురించి ఆయన అధికారులను ప్రశ్నించారు. తొలుత వర్షం వల్ల రోడ్లకు జరిగిన నష్టం గురించి పిఆర్, ఐటిడిఎ ఇంజనీరింగ్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. మండలంలోని రాజనపల్లి, కొల్లాపురం ప్రాంతాల్లో ఐటిడిఎ రోడ్లు కొంతమేర ధ్వంసమయ్యాయని వాటి మరమ్మతులకు సంబంధించి రూ.65 లక్షలకు ఎస్టిమేషన్స్ వేసినట్లు సంబంధిత ఎఇ తెలిపారు. విద్యుత్‌శాఖ సమీక్షలో భాగంగా విద్యుత్‌లైన్ల పునరుద్ధరణకు సంబంధించి జరుగుతున్న పనుల్లో జాప్యం జరుగుతున్నట్లు తెలుసుకున్న ఎమ్మెల్యే విద్యుత్ ఎడిఇ పై ఆగ్రహం వ్యక్తం చేసారు. వారం రోజులుగా పునరుద్ధరణ పనులు చేపట్టకుండా ఏం చేస్తున్నారంటూ ప్రశ్నించారు. నీటిలో మునిగిపోయిన డిటిఆర్‌ల గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వెంటనే ఆ పనులు పూర్తి చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. మిషన్‌భగీరథ అధికారులు గ్రామాలను సందర్శించి నీళ్లు అందని చోట వెంటనే సమస్య పరిష్కరించాలని ఆదేశించారు. శాఖాపరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకురావలన్నారు. నీటిపారుదలశాఖ సమీక్ష సందర్భంగా గోవిందాపురం, వాయిలబందం, ఊట్ల ప్రాంతాలలో ఫీడర్‌ఛానల్స్ ధ్వంసమయ్యాయని, బొల్లెపెల్లి రాళ్లకుంట మత్తడి కొట్టుకుపోయిందని సంబంధిత ఎఇ తెలిపారు. కాగా చెరువులు, కుంటలకు సంబంధించిన తూములకు అన్నింటికి ఖచ్చితంగా పెట్టర్లు ఏర్పాటు చేసే విధంగా పనులు చేపట్టాలని ఎమ్మెల్యే ఆదేశించారు. వలలు అడ్డం పెట్టకుండా చూడాలన్నారు. తూములు మూసి వేయడం వల్ల కట్టలు తెగే ప్రమాదం ఉందన్నారు. వ్యవసాయ సమీక్షలో భాగంగా మండలంలో భారీ వర్షాల కారణంగా 1200 ఎకరాల్లో వరి, ప్రత్తి, మక్కజొన్న, మిర్చి పంటలకు నష్టం జరిగినట్లు ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని వ్యవసాయాధికారి వివరించారు. ఎఇఒల సర్వే తర్వాత తుది నివేదిక అందజేస్తామన్నారు. కాగా పంట నష్టం వివరాలు సేకరించేందుకు అధికారులు క్షేత్రస్థాయికి వెళ్లాలని, నష్టపోయిన ప్రతి రైతును గుర్తించాలని ఆదేశించారు. సర్వే సమయంలో రైతులతో సామరస్యంగా వ్యవహరించాలన్నారు. అధికారులు దురుసుగా వ్యవహరిస్తే సరైంది కాదని, రైతులందరు ప్రభుత్వంపై ఆశతో ఉన్నారన్నారు. రైతు రుణమాఫీకి సంబంధించి బ్యాంకర్లతో సమన్వయమై అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ అమలు జరిగే విధంగా చూడాలన్నారు. వైద్య సమీక్షలో భాగంగా డెంగీ పాజిటివ్ వచ్చిన గ్రామాలలో పారిశుధ్య చర్యలు విస్తృతంగా చేపట్టాలని ఆదేశించారు. తీగలవేణి పిహెచ్‌సిలో ల్యాబ్‌టెక్నీషన్, అయోధ్యాపురం పిహెచ్‌సిలో డాటా ఎంట్రీ ఆపరేటర్ కావాలని వైద్యాధికారులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అటవీశాఖ నర్సరీల్లో ఇప్ప మొక్కలు అందుబాటులో ఉంచి విస్తృతంగా ప్లాంటింగ్ చేయించాలని ఎమ్మెల్యే కోరారు. ఇప్పపువ్వులో ఎన్నో ఔషధగుణాలున్నాయని, దీనిపై ప్రజలకు అవగాహన కలిగించాలని సూచించారు. సమీక్ష తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావం గూడూరు మండలానికి ఎక్కువగా లేకపోవడం మండలవాసుల అదృష్టమన్నారు. ప్రజాప్రభుత్వంలో ప్రజలకు అధికారులు ఎల్లవేళలా అందుబాటులో ఉండాలన్నారు. రైతులకు పంట రుణాలు ఇవ్వడంలో స్థానిక బ్యాంకుల అధికారులు వివిధ కారణాలను సాకుగా చూపుతూ తాత్సారం చేయవద్దని అన్నారు. ఎవరన్నా సిఫారస్ చేస్తేనే రుణాలిస్తామంటూ డిసిసిబి మేనేజర్ రైతులను ఇబ్బంది పెడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని, అలాంటి పద్ధతులు మేనేజర్ మానుకోవాలని, అర్హులైన రైతులందరికీ పంట రుణాలు ఇవ్వాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ సమావేశంలో ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, ఎఎంసి వైస్‌చైర్మన్ నరేష్‌రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.




## శాశ్వత పనులకు మోక్షం లేదా బురదమయంగా బస్టాండ్

గూడూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)



చిన్నపాటి వర్షానికే చిత్తడిగా మారుతున్న గూడూరు బస్టాండ్ ప్రాంగణాన్ని బాగు చేసే దిశగా శాశ్వత పనులు ఇంకెప్పుడు చేపడతారంటూ మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. వర్షం పడి ప్రాంగణం బురదమయంగా మారినప్పుడలా తాత్కాలికంగా డోజర్ల సాయంతో బురదను తొలిగిస్తున్న అధికారులు అక్కడికే తమ పనైపోయిందన్నట్లుగా చేతులు దులుపుకుంటున్నారని విమర్శిస్తున్నారు. గత సంవత్సరమే బస్టాండ్‌కు మరమ్మతులు చేపట్టిన సందర్భంగా ప్రాంగణాన్ని కూడా చదును చేసారని, ఆ సమయంలో నాణ్యతగా ఈ పనులు చేపట్టకపోవడం వల్ల ఈ వర్షాకాలం ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారిందంటున్నారు. నెల రోజులుగా వర్షం కురిసినప్పుడల్లా బురద పొలాన్ని తలపించే విధంగా బస్టాండ్ ప్రాంగణం మారిపోతున్నది. మధ్యలో కొంతమేర క్రషర్‌డస్ట్ పోయించి చదను చేయించినప్పటికీ అది సరిపడా లేకపోవడంతో మళ్లీ యదాతథస్థితికి చేరింది. వర్షం వల్ల బస్టాండ్ ప్రాంగణంలో ఏర్పడిన బురదను కొద్దిరోజుల క్రితం డోజర్‌తో ఒకపక్కకు నెట్టించిన అధికారులు ఇప్పుడు కూడా అదే పని చేయిస్తున్నారు. ఇటీవల ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాలకు తయారైన బురదను మంగళవారం డోజర్‌తో తొలిగించారు. అయితే ఇలా బురద ఏర్పడినప్పుడల్లా డోజర్‌తో పక్కకు నెట్టించడం కాకుండా శాశ్వత ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని ఆర్టీసి అధికారులను మండల ప్రజలు కోరుతున్నారు. మెటల్ వేయించి చదును చేయించడమో లేక సిసి చేయించడమో చేయాలని, వర్షం కురిసిన ప్రతిసారి బురదమయం కాకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయంలో ఆర్టీసి ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి గూడూరు బస్టాండ్‌లో నెలకొని ఉన్న ఇబ్బందులను వెంటనే తొలిగించాలని కోరుతున్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం

గూడూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో నిరుపేద కుటుంబానికి చెందిన పూనెం వీరస్వామి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కాంగ్రెస్‌పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆపార్టీ నాయకులు మంగళవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులకు రూ.9వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు బుడిగె సతీష్‌గౌడ్, మాజీ సర్పంచ్ పూనెం యాకయ్యతో పాటు బత్తుల రామన్న, భూపతి శ్రీను, బొల్లి సారయ్య, దొనికెల రమేష్, మహ్మదలీ, హరికృష్ణ, సూరయ్య, వీరస్వామి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు ఆత్మహత్య

గూడూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)

గూడూరుకు చెందిన ఎలమందల పెద్ద సమ్మయ్య(60) అనే వృద్ధుడు మంగళవారం తన ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న సమ్మయ్య భార్య వేములవాడ వెళ్లగా ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరివేసుకొని మృతి చెందాడని స్థానికులు తెలిపారు. ఆసుపత్రికి తరలించిన ఫలితం లేకుండా పోయిందన్నారు. కాగా మాజీ సర్పంచ్ రమేష్‌నాయక్ సమ్మయ్య మృతదేహాన్ని సందర్శించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అంత్యక్రియల నిమిత్తం కొంత ఆర్థికసాయమందించారు. ఈ సంఘటనపై కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## సిహెచ్‌సిని సందర్శించిన ఎమ్మెల్యే

గూడూరు, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)



గూడూరులోని సిహెచ్‌సిని మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్ మంగళవారం ఆకస్మికంగా సందర్శించారు. గూడూరులో నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే తొలుత నేరుగా ప్రభుత్వాసుపత్రిని సందర్శించారు. ఈ సందర్భంగా ఓపి వార్డుకు వెళ్లి రోగులను పలకరించారు. ఆసుపత్రి వర్గాలు అందిస్తున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. విష జ్వరాలు విస్తరిస్తున్న ప్రస్తుత తరుణంలో ఆసుపత్రిలో వైద్యులు నిరంతరం అందుబాటులో ఉండాలని ఎమ్మెల్యే ఆదేశించారు.

## అనారోగ్యంతో కాంగ్రెస్ కార్యకర్త మృతి

చెన్నారావుపేట,సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)

మండల పరిధిలోని పాత ముగ్దుంపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పటాన్ చిన్న మదర్ (50) గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు పోలేపల్లి భిక్షపతి గ్రామ నాయకులతో మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు.ఈ కార్యక్రమంలో మసీద్ చైర్మన్ పాషా, పఠాన్ బొత్త, జాన్, షేక్ యాకూబ్, షేక్ పెద్ద కరీం, సయ్యద్ అంకుస్, అక్బర్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి ఆధ్వర్యంలో నిత్యావసరాల అందజేత

కేసముద్రం, సెప్టెంబర్ 10, (ప్రభాతవార్త)



కేసముద్రంలోని వరద బాధిత కుటుంబాలకు బిజెపి ఆధ్వర్యంలో మంగళవారం నిత్యావసర సరుకులు అందజేసారు. ఇటీవల జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యుడు జాటోతు హుసేన్‌నాయక్ స్థానిక వరద బాధితులను పరామర్శించిన అనంతరం ఆయన సహకారంతో ఉప్పరపల్లి రోడ్డులోని బ్రిడ్జి పక్క నుండి గురు మందిరం వరకు గల వరద బాధిత కుటుంబాలకు బియ్యం, పప్పు, నూనె తదితరాలను అందజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పొదిల నరసింహారెడ్డి, కార్యదర్శులు గాంతి వెంకట్‌రెడ్డి, బోగోజు నాగేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షుడు ఓలం శ్రీనివాస్, వల్లపు వెంకటేశ్వర్లు, కంచ సురేందర్, గద్దం సంతోష్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.

# ధీర వనిత ఐలమ్మ స్ఫూర్తిదాయకం

## జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

నిజాం దొరల పెత్తనానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తికోసం పోరాడిన ధీరవనిత అయిన చాకలి ఐలమ్మ ఎంతో స్ఫూర్తిదాయకమని జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా అన్నారు. మంగళవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్‌తో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌భాషా చాకలి ఐలమ్మ 39వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ భూస్వాములు, రజాకార్లు, నిజాం దొరల పెత్తనానికి వ్యతిరేకంగా భూమి, భుక్తి, విముక్తికోసం పోరాడిన ధీరవనిత అయిన చాకలి ఐలమ్మ ఎంతో స్ఫూర్తిదాయకమన్నారు. జిల్లాలోని పాలకుర్తి నియోజకవర్గానికి చెందిన ఆమె చరిత్ర గురించి తెలుసుకోవడం చాలా అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అటువంటి వీరనారి చాకలి ఐలమ్మ మన జనగామ జిల్లాకు చెందడం చాలా గర్వకారణమన్నారు. అదేవిధంగా జిల్లా అధికారులు, రజకసంఘం అధ్యక్షులు, నాయకులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు అని ఆమె విరోచిత పోరాటాన్ని కొనియాడారు. కార్యక్రమంలో బీసీవెల్ఫేర్ అధికారి రవీందర్, వివిధ శాఖల అధికారులు, రజక సంఘం అధ్యక్షులు ఉల్లెంగుల వెంకటేశ్వర్లు, రజకసంఘం నాయకులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆర్టీసీ డ్రైవర్లకు ఉరితాడుగా మారిన బ్రీత్ ఎనలైజర్స్

## భయం గుప్పిట్లో వరంగల్ టూ డిపో డ్రైవర్లు

### బ్రీత్ ఎనలైజర్లు తప్పుడు రిపోర్టు ఇస్తున్నాయంటూ ఆర్టీసీ డ్రైవర్ల నిరసన



**ప్రభాతవార్త-బాలసముద్రం:**

వరంగల్ టు డిపోలో గత పది రోజులుగా నలుగురు డ్రైవర్లకు ఎనలైజర్లు తప్పుడు రిపోర్టులు ఇచ్చాయంటూ డ్రైవర్లు నిరసనకు దిగారు. ఆగస్టు 31న యాకూబ్ అనే డ్రైవర్ స్టాఫ్ నెంబర్ 652444 ఎటునాగారం డ్యూటీకి ఉదయం ఏడు గంటలకు బస్సు తీసుకొని డిపోలోని సెక్యూరిటీ వద్ద రిపోర్ట్ చేసిన తరువాత ఆర్టీసీ నిబంధనలో భాగంగా సెక్యూరిటీ సిబ్బంది బ్రీత్ ఎనలైజర్ ద్వారా చెక్ చేయగా 100/138 ఆల్కహాల్ ఉన్నట్లు బ్రీత్ ఎనలైజర్ చూపించడంతో బెంబేలెత్తిన డ్రైవర్ వెంటనే స్థానిక హనుమకొండ పోలీస్ స్టేషన్‌కి వెళ్లి చెక్ చేయించుకోగా జీరో వచ్చిందని తెలియజేశారు. తనకు ఎటువంటి అలంటి అలవాటు లేదని అయినా బ్రీత్ ఎనలైజర్ తప్పుడు రిపోర్ట్ ఇవ్వడంతో తన డ్రైవర్ విధులు నిలిపివేసి గత 10రోజుల నుండి అధికారులు డిపో స్పేర్ పెట్టారని తెలియజేశారు. మరుసటి రోజు సెప్టెంబర్ 1న కె.నరేందర్ అనే డ్రైవర్ స్టాఫ్ నెంబర్ 653081 ఉదయం ఏడు గంటల రాజధాని బస్సుతో ఉప్పల్ ఎక్స్ రోడ్డుకు డ్యూటీకి వెళ్లడం కోసం బస్సును తీసుకోని సెక్యూరిటీ వద్ద రిపోర్ట్ చేసి బ్రీత్ అనలైజర్ ద్వారా చెక్ చేయగా 24 వచ్చిందని ప్రభాతవార్తకు తెలియజేశారు. వెంటనే అతను స్థానిక హనుమకొండ పోలీస్ స్టేషన్‌లోని బ్రీత్ ఎనలైజర్ ద్వారా చెక్ చేయగీ జీరో వచ్చిందని తెలిపారు. తనకు తన కుటుంబ సభ్యులకు ఎవరికి ఎటువంటి ఆల్కహాల్ తీసుకొనే అలవాటు లేదని కానీ బ్రీత్ ఎనలైజర్ మిషన్ రిపోర్ట్ చూసి తాను నిర్గాంతపోయానని అన్నాడు. తాను ఎటువంటి విచారణకైనా సిద్దమేనని తన గ్రామంలో తన బందువర్గంలో తన గురించి ఎవరైనా అడగవచ్చు అని, తప్పుడు రిపోర్టుతో మనశ్శాంతి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# పీవీ విజ్ఞాన కేంద్రంను పూర్తి చేయాలి: కలెక్టర్ ప్రావీణ్య





**భీమదేవరపల్లి, ప్రభాతవార్త :**

పీవీ విజ్ఞాన కేంద్రంని త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ కలెక్టర్ ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం రోజున మాజీ ప్రధాని పీవీ నరసింహారావు స్వగ్రామాన్ని హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సందర్శించి గత ప్రభుత్వం చేపట్టిన పనులైన పివి విజ్ఞాన కేంద్రంలోని ఆడిటోరియం, సైన్స్ మ్యూజియం, గ్యాలరీ, మెడిటేషన్ సెంటర్, క్రీడాస్థలం తదితర పనులను ప్రజా ప్రతినిధులను, అధికారులను నాణ్యత పూర్తి చేయాలని కలెక్టర్ అన్నారు. అనంతరం ప్రభుత్వ ఉన్నత ఆసుపత్రి సందర్శించి పరిశీలించి ఎక్సరే యంత్రం పనిచేయకపోవడంతో దాని మరమ్మత్తు ప్రతిపాదనలను పంపించాలని మండలంలోని ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఆదేశించారు. అనంతరం భీమదేవరపల్లి కస్తూర్బా పాఠశాల సందర్శించి తరగతి గదులు, కిచెన్, టాయిలెట్స్, పాఠశాల ఆవరణ పరిశీలించి అమ్మ, ఆదర్శ పాఠశాల పథకంలోని భాగంగా మంజూర నిధులతో మరమ్మత్తులు కోసం ప్రతిపాదనలు పంపించి అభివృద్ధి పనులు చేయాలని అధికారులు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీఈవో వాసంతి, డిఎంహెచ్వో డాక్టర్ లలిత దేవి, ఆర్డివో వెంకటేష్, ఎమ్మార్వో ప్రవీణ్, ఎంపిడీవో వీరేశం, వంగర గ్రామ పంచాయతీ కార్యదర్శి గుడికందుల మధు తదితర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ

## శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్



**ప్రభాతవార్త-బాలసముద్రం:**

బాలసమద్రంలోని బిఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమం ఏర్పాటు చేశారు. చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు, పీడీత వర్గాల ప్రతీక, అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత అని అన్నారు. భూస్వాములు, పెత్తందారులకు వ్యతిరేకంగా పోరాడిన మహానీయురాలు, కేసీఆర్ హయాంలో నాటి తెలంగాణ ప్రభుత్వం మహానీయులను గుర్తించింది, జయంతులను, వర్ధంతులను అధికారికంగా నిర్వహించిందన్నారు. మన అస్తిత్వానికి మనం ఇచ్చే సమూచిత గౌరవం అంటే ఐలమ్మ విగ్రహాలను ప్రతిష్టించడం అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఉద్యమానికి, ఉద్యమ చరిత్ర విశ్వవ్యాప్తం అయ్యిందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్యా కళాశాలలో తరగతుల ప్రారంభానికి సిద్దం: జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా

### -ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కలెక్టర్

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాలలో తరగతులు ఈ విద్యా సంవత్సరం నుండి ప్రారంభానికి సిద్దం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ అధికారులతో కలిసి నూతనంగా నిర్మించిన కళాశాల నిర్వహణ, ఆస్పత్రిలో సేవలందించేందుకు అవసరమైన బోధన, బోధనేతర సిబ్బంది, ఇతర మౌలిక వసతులు, పరకరాలు సమకూర్చుకొని ఈ విద్యా సంవత్సరం నుండి వైద్య తరగతులు, వైద్య సేవలు అందించుటకు చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్‌ను కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ దాస్,



డిఆర్డీఓ కౌసల్యాదేవి, జెడ్పిసీఈఓ రామిరెడ్డి, జిల్లా బిసి సంక్షేమ అధికారి పుష్పలత, టిజిఎం ఐడిసి ఈఈ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 15 వరకు కళాశాలలో ప్రవేశాలు

**కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

కేసముద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రవేశాలకు ఈనెల 15 వరకు మాత్రమే అవకాశం ఉందని, విద్యార్థులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ అజీజ్‌బేగ్ కోరారు. ఈ విద్యాసంవత్సరం నుండి కళాశాలలో ఇఎపిసిఇటి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, డిజిటల్ క్లాసుల ద్వారా విద్యాబోధనకు ఏర్పాట్లు జరుగుతున్నాయని తెలిపారు. పూర్తిస్థాయిలో తమ కళాశాలలో ప్రయోగశాల సౌకర్యం కూడా ఉందని తెలిపారు. గూడూరు, మహబూబాబాద్ ప్రాంతాల నుండి ఎస్ఎస్‌సి ఉత్తీర్ణులై ఉన్న విద్యార్థులు తమ కళాశాలలో ప్రవేశం పొందాలని కోరారు.

# వరదబాధితులకు రూ.10వేలు విరాళం




**కేసముద్రం, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త**

వరదబాధితులకు తమ వంతు సాయంగా స్థానిక పిడిఎస్ఎస్ స్వచ్ఛంద సంస్థ రూ.10వేల విరాళాన్ని సిఎం సహాయనిధికి అందజేసింది. సదరు చెక్కును మంగళవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీనాయక్‌కు సంస్థ ప్రతినిధులు అందజేసారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంధ సంస్థ నిర్వాహకులు బనిశెట్టి విజయ, వెంకటేష్‌లను అభినందించారు. వీరిని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరు తమకు తోచిన రీతిలో సిఎం సహాయనిధికి తమ విరాళాలు అందజేయాలని, ఆ మొత్తం వరద బాధిత కుటుంబాకు ఏదో ఒక రూపంలో అందుతుందని అన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గ ప్రజలు ఇందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

## పదో వార్డులో విఘ్నేశ్వరునికి ప్రత్యేక పూజలు

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



నర్సంపేట నియోజకవర్గం మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డులోని పోచమ్మ ఆలయంలో విఘ్నేశ్వరుని పూజా కార్యక్రమం నాల్గోవ రోజు గణపతికి ఇష్టమైనటువంటి తులసి మాలలతో భక్తి శ్రద్ధలతో కౌన్సిలర్ నాగెళ్లి పద్మ ప్రసాద్ పోచమ్మ యూత్ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో వేద పండితులు నిశాంత్ శర్మ అయ్యగారిచే జరిపించారు. కౌన్సిలర్ నాగెళ్లి పద్మ ప్రసాద్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణం నియోజకవర్గం వార్డులోని ప్రజలందరూ ఆ విఘ్నేశ్వరుని ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని చెప్పి ప్రతి ఇంటిలో సుఖసంతోషాలు ఆయురారోగ్యాలతో వ్యాపారంలో విద్యలో ప్రతి ఒక్కరూ రాణించాలని ఆ దేవుడి ఆశీస్సులు అందరికీ ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కళ్యాని సతీష్ దంపతులు నాగెళ్లి ప్రణీత ప్రవీణ్ దంపతులు ఎదురబోయిన మౌనిక నవీన్ దంపతులు అదర్సండె రమదేవి రాజు దంపతులు రావిళ్ల సుమతి రమేష్ ఎదురబోయిన రామస్వామి తొటం వెన్నెల నిశాంత్ బొల్లా సుమ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ సమైక్యత బిజెపి ద్వారానే సాధ్యం

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



ఎలాంటి ప్రాంతీయ తారతమ్య భేదాలు లేకుండా దేశ సమైక్యత కేవలం ప్రధాని నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో బిజెపి ప్రభుత్వం ద్వారానే సాధ్యమవుతుందని ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాపరెడ్డి అన్నారు. మండల అధ్యక్షులు దుంకదువ్వ రంజిత్ అధ్యక్షతన మండలంలోని లింగాపురం గ్రామంలో మంగళవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని ఎలాంటి వివక్షత లేకుండా అభివృద్ధికి పాటుపడుతున్నాడు అన్నారు. నేటి యువత బిజెపిలో చేరి ప్రధానికి అండగా నిలవాలన్నారు. దేశం అభివృద్ధి దిశగా వెళ్తుంది అంటే అందుకు ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. ప్రతి బూత్‌లో బూత్ అధ్యక్షులు సభ్యత్వ కార్యక్రమాలు చేపట్టి విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంటెస్టెడ్ అభ్యర్థి కంభంపాటి పుల్లారావు, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నర్సింహారాములు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, అజ్మీరా శ్రీను, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి గద్దం ఆంజనేయులు, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచంద్ర రెడ్డి, రాధ, కృష్ణా, పృథ్వీ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడికి పరామర్శ

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

చెన్నారావుపేట గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కందగట్ల సాంబయ్యను ఆ పార్టీ నాయకులు పరామర్శించారు. సాంబయ్య తండ్రి కందగట్ల భిక్షపతి అనారోగ్యంతో మంగళవారం ఉదయం మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బాల్నె వెంకన్న పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాంరెడ్డి, సర్పంచ్ మల్లయ్య, కంది కృష్ణారెడ్డి, విజయ రామరాజు, మహేందర్ రెడ్డి, ములుక సాంబయ్య, శ్రీధర్ రెడ్డి, ఎండి రఫీ, మాదాసి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.



## అంటు వ్యాదులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ సత్యశారదా

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



వర్షాల సీజన్ కావడంతో విద్యార్థులకు అంటువ్యాదులు ప్రభలకుండా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సత్యశారద సూచించారు. నర్సంపేట కేంద్రంలోని మహాత్మజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల బాలికల రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలను మంగళవారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని విద్యార్థులు చదువుకునే తరగతి గదులు, భోజన శాల, వంటశాల, నిద్రించే గదులు, మరుగుదొడ్లు, త్రాగునీటి ప్లాంట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. టాయిలెట్ల వద్ద పరిశుభ్రత పాటించాలన్నారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను కలెక్టర్ స్వయంగా తెరిచి ఫిర్యాదులను పరిశీలించారు. తగిన గదిలోని డిజిటల్ క్లాస్ బోర్డును పరిశీలించి విద్యార్థులకు సిలబస్ ఎంత వరకు పూర్తి అయిందని ప్రశ్నించారు. ప్రధానంగా పాఠశాల పరిసరాలతో పాటు విద్యార్థులు నిద్రించే గదులు, టాయిలెట్స్, వంటశాలల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత నివ్వాలన్నారు. జిల్లాలో వర్షాలు కురుస్తున్నందున పాఠశాల ఆవరణంలో నీరు చేరి దోమలు పెరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థులకు వడ్డించే ఆహారం కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని మంచినీటి ప్లాంట్లను ఎప్పటికప్పుడు శుభ్రతపరుస్తూ రక్షిత మంచినీరు అందించాలన్నారు. సకాలంలో సిలబస్ పూర్తి చేసి ప్రతి విద్యార్థి ఉత్తమ ఫలితాలు సాధించేలా కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. కలెక్టర్ వెంట డీఆర్డీవో కౌలస్యాదేవి, జడ్పిసీఈవో రామిరెడ్డి, జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి పుష్పలత, వార్డెన్ తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలు

నర్సంపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



పట్టణంలోని పద్మశాలి సేవా సంఘం ఆధ్వర్యంలో కొనసాగుతున్న గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష్మీగణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం లక్ష్మీగణపతి రుద్రహోమాన్ని నిర్వహించారు. వేద పండితులు కృష్ణమూర్తి ఆధ్వర్యంలో హోమ క్రతువు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ హోమంలో పట్టణానికి చెందిన 150 మంది దంపతులు పాల్గొన్నారు. అనంతరం మహాన్నదానాన్ని నిర్వహించారు. పూజల్లో పాల్గొన్న దంపతులకు లక్కీడ్రా ద్వారా ఐదుగురిని ఎంపిక చేసి వెండి కుంకుమ భరిణలను అందజేశారు. ఈ సందర్భంగా గణపతి లడ్డును వేలంపాట ద్వారా పరికిపండ్ల ఏకాంబరం రూ. 30116తో దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు రుద్ర ఓంప్రకాష్, కామని రవీందర్, రాజేందర్, పర్వ శ్రీధర్, కోదాటి గోపాలకృష్ణ, బాల్నె జగన్, ఎంగిలి బిక్షపతి, కోడూరు రవి, తదితరులు పాల్గొన్నారు

## సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యం

నర్సింహులపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

ఉపాధ్యాయ సమస్యల పరిష్కారమే పిఆర్‌టియు లక్ష్యమని సంఘం మండల అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాల పాఠశాలల్లోని ఉపాధ్యాయులను కలిసి పిఆర్‌టియు సంఘ సభ్యత్వ నమోదు కార్యకమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి కొండ పంజీవ, మహిపాల్, శేఖర్, లచ్చు, నరేష్, ఎచ్ఎం జాఫర్, నర్సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

దుగ్గొండి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



గ్రామీణ ప్రాంత ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ డిఎం అండ్ హెచ్‌వో డాక్టర్ ప్రకాష్ అన్నారు. మండలంలోని వెంకటాపురం గ్రామంలో మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ మెడికల్ కాలేజీ జనరల్ ఆస్పత్రి నర్సంపేట దుగ్గొండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ముందుగా 221మందికి అన్ని రకాల వైద్య పరీక్షలు చేశారు. 27మందికి డెంగ్యూ, మలేరియ పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సంపేటలో నూతనంగా ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రజలకు అందుబాటులో వైద్యం అందించాలన్నది లక్ష్యమన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే వ్యాధులు వాంతులు, విరోచనాలు, జ్వరాలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ మురళీ ప్రభుత్వ ఆస్పత్రి ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. కలుషితమైన నీరు త్రాగి అనారోగ్యాల బారిన పడకుండా కాచ్చి వాడపోసిన నీరు త్రాగాలన్నారు. మన ఇంటి చుట్టూ గుంతలలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు వేడి పదార్థాలను తీసుకోవాలన్నారు. 27మందికి డెంగ్యూ మలేరియా పరీక్షలు చేశామన్నారు. ఎవరికి డెంగ్యూ మలేరియా నిర్ధారణ కాలేదన్నారు. ఈ శిబిరంలో డాక్టర్లు పార్వతి, సిహెచ్ జ్యోతి, వాసవి, అర్జున్ రెడ్డి, చంద్రశేఖర్, రాజు, అక్షిత, జయరాం, మహేందర్ రెడ్డి, విజయ్ కుమార్, దుగ్గొండి ప్రాథమిక వైద్య అధికారి కిరణ్‌రాజ్, భరత్ కుమార్, పృథ్వీరాజ్, వనమాల, దుర్గారాణి, ససిహెచ్‌వో సలోమి, హెచ్ఈఓ సాంబయ్య, విజయలక్ష్మి, సరిత, రవీందర్, రహేమాన్, చానక్య, రజిత, సరిత, పంచాయతీ కార్యదర్శి వైనాల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్‌గా బాధ్యతల స్వీకరణ

దంతాలపల్లి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త

మండలానికి నూతన తహశీల్దార్‌గా కాటం చంద్ర రాజేశ్వర్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. నేటి వరకు తహశీల్దార్‌గా విదులు నిర్వహించిన శ్రీనివాస్‌రావు విరమన పొందటంతో కామరెడ్డి జిల్లాలో డిటీగా విదులు నిర్వహించిన సేవద్యంలో పదోన్నతిపై మండలానికి తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ... మండల ప్రజలకు తాము అందుబాటులో ఉంటూ చట్టపరంగా సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నామని, మండల ప్రజలు తమకు సహకరించి, తమ సేవలను వినియోగించుకోవాలని సూచించారు.

## ప్రజలను అప్రమత్తం చేస్తూ వ్యాధులను నియంత్రించాలి

-ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్

చెన్నారావుపేట, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త



సీజనల్ వ్యాధులు ఎక్కు వగా వ్యాపిస్తున్నం దున ప్రజలను అప్రమత్తం చేస్తూ వ్యాధులను నియంత్రి చాలని ఎన్సిబిడిసి ప్రోగ్రాం అధికారి డాక్టర్ మోహన్ సింగ్ అన్నారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అక్కల్‌చెడ గ్రామంలో ఎన్‌సిడి ప్రోగ్రాం అధికారి గోపాల్‌రావుతో కలిసి గృహ సందర్శన చేసి జ్వర పిడితులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఇతర శాఖల అధికారులు, గ్రామంలోని యువజన సంఘాలు, మహిళా సంఘాలతో సమన్వయం చేసుకొని ప్రధాన సమస్య అయిన శానిటేషన్ పనులను చేపట్టాలని సూచించారు. ప్రజలు కూడా ఇంటి చుట్టూ ఉన్న పరిసరాలను నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు నిర్వహించి ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ సరోజ, సిహెచ్ఓ భద్రయ్య, హెల్త్ సూపర్‌వైజర్లు రామేల్, కీర్యా, వైద్య సిబ్బంది శివాజీ, సురేందర్, వెంకట్ రెడ్డి, లింగమూర్తి, సారియా, రాణి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.